


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 2 ఆగస్టు 2025 15 పేజీలు




# పెన్షన్ పొందేందుకు ఇక ముఖమే గుర్తింపు

- వృద్ధులకు తొలిగిపోతున్న వేలిముద్ర బాధలు
- ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌తో సేవలు



సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి

పింఛన్ కావాలంటే.. వేలిముద్రలు వేయాలంటారు కానీ చేతి వేళ్ళు సహకరించడం లేదు ఇప్పుడు ఎలా... ఇదే వృద్ధుల గుండెల్లోని మాట. కానీ ఇక ఆ ఇబ్బంది తిరుగులేని గతంగా మారబోతోంది. తెలంగాణ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ఫేస్ స్కాన్ విధానం వృద్ధుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపబోతోంది. వయస్సు రీత్యా వేలిముద్రలు సరిగా అందక ఇబ్బందులు పడుతున్న వారికి ఇది వరం కాబోతుంది. మళ్లీ మళ్లీ వేళ్ళు తిప్పుతూ బయోమెట్రిక్ వేదికల చుట్టూ తిరిగే రోజులు పోయాయి. ఇక నుంచి మొబైల్ ఫోన్ కెమెరా ముందు ముఖం చూపితే చాలు, పింఛన్ డబ్బులు వృద్ధుల చేతిలోకి చేరుకుంటాయి.

2లో

## పంచాయతీ కార్యదర్శి సస్పెండ్

సూర్య జగిత్యాల ప్రతినిధి

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని చందయపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి రాజన్నను సస్పెండ్ జగిత్యాల జిల్లా కల ్టర్ బి సత్య ప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వం కార్యదర్శుల హాజరు కోసం లొకేషన్ షేర్ చేయడంతో పాటు ఫేస్ రికగ్నేషన్ యాప్ రూపొందిం చగా ఆ యాప్‌లో పంచాయతీ కార్యదర్శి రాజన్న తన ముఖానికి బదులు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఫోటోను జూన్ నెలలో హాజరు వేసే క్రమంలో అప్ లోడ్ చేసినట్లు అధికారులు గుర్తించి షోకాజ్ నోటీసులు జారీ చేసి విచారణ జరిపి సస్పెండ్ చేశారు. అయితే పంచాయతీ కార్యదర్శి తనకు బదులుగా హాజరు కోసం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఫోటోను వాడడం జిల్లాలో చర్చనియాంశంగా మారింది



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తి చేయాలి

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన విప్

సూర్య చందుర్తి

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణలు శరవేగంగా పూర్తి చేయాలి అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. చందుర్తి మండల కేంద్రం లోనీస్థానిక రైతు వేదికలో శుక్రవారం రోజున అర్హులైన 21 మంది లబ్ధిదా రులకు 7 లక్షల 35 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు పెద్ద పీట వేస్తుందని అన్నారు. మహిళ ప్రజలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత

(మిగతా 2లో)

## ఇసుక తోడేళ్లు " అనే వార్తకు అధికారుల స్పందన

సూర్య, వీణవంక

2లో




## ఆధమరిస్తే.. అపాయమే..!

2లో

సూర్య గంభీరావుపేట



# పెన్షన్ పొందేందుకు ఇక ముఖమే గుర్తింపు

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

ఈ నెల నుంచే ఈ వ్యవస్థ అమల్లోకి రానుందని అధికారులు తెలియజేసారు. "వృద్ధుల ప్రయోజనాల కోసం, మృతుల పేర్లపై నకిలీగా పెన్షన్ తీసుకునే అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి ఈ పథకం ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది.ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా లబ్ధిదారుల ముఖాన్ని స్కాన్ చేసి, వారి వివరాలను ధృవీకరించి పింఛన్ అందజేస్తారు. ఇప్పటికే కొన్ని చోట్ల ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తయిందని, తద్వారా వృద్ధుల సౌకర్యం పెరిగిందని అధికారులు వెల్లడిస్తున్నారు. పేద వృద్ధులకు పెన్షన్ అంటే భరోసా... ఇప్పుడు ఆ భరోసా మరింత సులభంగా, సురక్షితంగా అందనున్నందుకు



లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ గుర్తింపు యాప్ తో పెన్షన్లు ఇవ్వడం వల్ల వృద్ధులు, వేలిముద్రలు రాని వారికి ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు చెందిన వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు చేయూత ఇవ్వాలని ఉద్దేశంతో చేయూత పథకం వలన ప్రతి నెలా లబ్ధిదారులకు పెన్షన్ డబ్బులను ప్రభుత్వం అందజేస్తున్నట్లు తెలిపారు.పంచాయతీ కార్యదర్శులు బిల్ కలెక్టర్ లు, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ద్వారా నూతనంగా ప్రభుత్వం రూపొందించిన ముఖ గుర్తింపు ప్రత్యేక యాప్ ద్వారా పెన్షన్ అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ నెల నుంచి కొత్త విధానంలోనే పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పింఛన్ విభాగం సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి పంపిణీ పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఎక్కడైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే అప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు

## - కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ - కొత్తపల్లిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ - 45 వాహనాలు స్వాధీనం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని కమీషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వ్యక్తులపై సమాచారం అందించాలని ప్రజలను కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఏదైనా సమాచారం ఉంటే డయల్ 100 ద్వారా లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపల్లిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో పలు అంశాలపై తనిఖీలు కొనసాగినవన్నారు. పాత నేరస్థులు అద్దెకు ఇల్లు తీసుకుని నివసిస్తున్నారా అని ఆరాదీశారు. సరైన ధృవపత్రాలు లేని 45 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 43 బైకులు, 02 ఆటోలు ఉన్నాయి.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు స్థానిక ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.సైబర్ నేరాలు జరుగుతున్న తీరును వివరించి, సైబర్ నేరానికి గురైనట్లయితే వెంటనే స్పందించి, నేరం జరిగిన గంట లోపల 1930 నంబర్‌కు ఫోన్ చేయడం ద్వారా తస్కరించబడిన సొమ్మును ఫ్రీజ్




చేసి తిరిగి పొందవచ్చని తెలిపారు.మాదక ద్రవ్యాలను దుర్వినియోగం చేయడం, వాటిని అక్రమంగా రవాణా చేయడం, అమ్మకం, వినియోగించడం చట్ట ప్రకారం నేరం అని పోలీసులు స్పష్టం చేశారు. అంతేకాకుండా, వాటి వలన కలిగే దుష్పరిణామాలపై స్థానికులకు అవగాహన కల్పించారు.షీ టీం ఇన్‌స్పెక్టర్ శ్రీలత మాట్లాడుతూ, సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న మోసాల గురించి విద్యార్థినులకు వివరించారు. ముఖ్యంగా అమ్మాయిలు తమ ఫోటోలను నమ్మి ఎవరికీ పంపవద్దని, అలా పంపిన ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని హెచ్చరించారు. ఆకతాయిల వేధింపులకు గురైతే అటువంటి పరిస్థితుల్లో భయపడకుండా ధైర్యంగా షీ టీమ్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. షీ టీమ్‌లో ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలను గురించి అవగాహనా కల్పించారు. చాలా వరకు ప్రమాదాలు రోడ్డు నియమాలను పాటించక పోవడం వలన జరుగుతున్నాయని తెలిపారు. అందువలన ప్రజలు తమవంతు భాధ్యతగా ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో భాగస్వామ్యులై, డ్రగ్ రహిత సమాజ నిర్మాణం కోసం పాటుపడతామని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులు, విద్యార్థులు, అధికారులంతా ప్రతిజ్ఞ చేసారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు నిరంజన్ రెడ్డి, శ్రీలత, పుల్లయ్య, ప్రదీప్ కుమార్ లతో పాటు దాదాపు 150 పోలీసు అధికారులు సిబ్బంది తో పాటు 500 మంది స్థానికులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆటలు ముఖ్యం యువతే లక్ష్యం

## - క్రీడల ద్వారానే చెడు వ్యసనాలకు చెక్. - ప్రతి క్రీడాకారుడు యాంటీ డ్రగ్స్ వారియర్ గా పనిచేయాలి.

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**

జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువతే లక్ష్యంగా సరైన మార్గంలో ఉంచాలనే ధ్యేయంతో జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. యువత తమ ఆలోచనలు సరైన దిశలో వినియో గించుకోవాలని, సామాజిక బాధ్యతతో ముంద డుగు వేయాలనీ మాదకద్రవ్యాల విని యోగం వల్ల కలిగే అనర్ధాల పై యువతకు అవగాహన కలిగించాలనే ఉద్దేశంతో జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మెగా వాలీబాల్ టోర్నమెంట్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఘనంగా ప్రారంభిం చారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి టోర్న మెంట్ సూచికగా బెలూన్ల ను గాల్లోకి వదిలి టోర్నమెంట్‌ను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ జిల్లా పోలీసులకు , యువతకు సత్సంబంధాలు మెరుగుపరచాలని జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మెగా వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించడం జరిగిందని గడిచిన కొన్ని రోజులుగా పోలీస్ స్టేషన్, సర్కిల్ స్థాయిలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించి గెలుపొందిన వారిని జిల్లా స్థాయిలో నిర్వహిం చడం జరిగిందని అన్నారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాల వినియోగాన్ని నిరోధం చేందుకు అవగాహన పెంచే ఉద్దేశ్యంతో, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువతను సరైన మార్గంలో ఉంచాలనే లక్ష్యంతో జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను నిర్వహించడం జరిగిందని అన్నారు.యువత తమ ఆలోచనలు సరైన దిశలో వినియోగించుకోవాలని, సామాజిక బాధ్యతతో ముందడుగు వేయాలని సూచించారు. టోర్న మెంట్లో పాల్గొన్న ప్రతి ఒక్క క్రీడాకారుడు యాంటీ డ్రగ్స్ వారియర్ గా పనిచేసి డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడంలో కృషి చేయాలని సూచించారు. యువకులు చెడు అలవాట్లకు, ఇతర చెడు మార్గాల వైపు మరలకుండా చదు వుపై ప్రత్యేక దృష్టి పెట్టి. ఉద్యోగాలు సంపాదిం చి, తమ తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని, గ్రామానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యువత చే మాధకద్రవ్యాలకు అలవాటు పడకుండా ఉంటామని అదేవిధంగా




తమ చుట్టుపక్కల ఉండే వారికీ మాధకద్రవ్యాల వినియోగం వాళ్ళ కలిగే అనర్ధాల గురించి వివరిస్తామని,జిల్లాను గంజా యి రహిత జిల్లాగా మార్చడానికి తన వంతు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేపించారు. ఈ యొక్క కార్యక్రమం లో ఎస్ బి డి ఎస్ పి వెంకటరమ ణ, సైబర్ క్రైమ్ డిఎస్పీ వెంకటరమణ, జగిత్యాల ,మెట్పల్లి డిఎస్పీ లు రఘు చందర్,రాములు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్,వేణు, సైదులు, డిసిఆర్బి, ఎస్బి, సిసిఎస్, ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,ఆరిఫ్అలీఖాన్, శ్రీనివాస్, సి.ఐ లు అనిల్ కుమార్, సుధాకర్, కరుణాకర్ ,రామ్ నరసింహారెడ్డి, సురేష్ , ఎస్.ఐలు పోలీస్ సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణలు శరవేగంగా పూర్తి చేయాలి.

(మొదటి పేజీ తరువాయి)

విద్యుత్, 500 సిలిండర్, రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మన ప్రాంతంలో అనేక మందికి సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మట్టి కొరత లేకుండా చూడాలి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణనికి మట్టి కొరత లేకుండా చూడాలనీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.. లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలను శరవేగంగా పూర్తి చేసుకుని ఈ దసరా వరకు గృహప్రవేశం చెయ్యాలని లబ్ధిదారులకు సూచించారు..

**- కార్యకర్తలతో కలిసి చాయ్ తగిన విప్.**

మల్యాల గ్రామంలో కార్యకర్తలతో కలిసి తేనేటివిందు సేవించారు.. ఈ సందర్భంగా తాజా రాజకీయాలపై చర్చించారు.. అనంతరం గ్రామంలోని పలు సమస్యలను విప్ దృష్టికి తీసుకెళ్లగా వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# ఇసుక తోడేళ్లు " అనే వార్తకు అధికారుల స్పందన

**సూర్య, వీణవంక**

అక్రమ ఇసుక డంపులపై " ఇసుక తోడేలు " అనే శీర్షికన " సూర్య దినపత్రిక "లో గత నెల జూలై 24న వార్తా ప్రచురితం అయ్యింది. దీనిపై అధికారులు శుక్రవారం స్పందించి వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి లో అక్రమంగా ఉన్న ఇసుక



డంపులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్ఐ రవీందర్, కానిస్టేబుల్ దినేష్ పోతిరెడ్డిపల్లిలోని సర్వే నెంబర్ 349 భూమిలో అక్రమంగా నిల్వ ఉన్న ఇసుక సుమారు 130 ట్రాక్టర్ల ట్రిప్పులను పరిశీలించి సీజ్ చేశారు. ఇసుకను సీజ్ చేసిన విషయాన్ని తహశీల్దార్ రజితకు సమాచారం అందజేశారు. కాగా ఇంకా అక్కడక్కడ ఉన్న ఇసుక డంపులను అధికారులు పరిశీలించి, అక్రమంగా ఇసుక నిల్వ ఉన్న వాటిని సీజ్ చేసి, అక్రమదారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# ఆధమరిస్తే.. అపాయమే..!

**సూర్య, గంభీరావుపేట**

గంభీరావుపేట - లింగన్నపేట గ్రామాల మధ్యలో కామారెడ్డి సిద్దిపేట ప్రధాన రహదారి పైన మానేరు వాగు పక్కన లో లెవెల్ వంతెన పై కల్వర్ట్ కూలిపోయి ప్రమాదకరంగా మారింది. వాహనదారులు ఏమాత్రం అదుపు తప్పిన ఆ కాలువ గుంతలో పడే ప్రమాదముంది. ప్రతినిత్యం వందల సంఖ్యలో వాహనాల రాకపోకలు కొనసాగుతుంటాయి. ఏళ్లుగా అధికారులు పట్టించుకోవడంలేదని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారులు స్పందించి కల్వర్టుకు మధ్యలో ఉన్న కాలువపై వెంటనే నిర్మాణం చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి పట్టణం బీసీ కాలనీకి చెందిన దండే పరందాములు (43) ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీస్ లు తెలిపిన వివరాలు ప్రకారం పరందాములు టైలరింగ్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గత కొంత కాలంగా మద్యానికి బానిసై జీవితం పై విరక్తి చెంది గురువారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి



వేసుకొని మృతి చెందాడు. మృతుడి భార్య దండే కవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మహిళలు వ్యాపారంతో స్వయం సమృద్ధి సాధించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాల సభ్యులు మహిళలకు ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. ఇందిరా మహిళా శక్తి కింద సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని పెద్దూర్‌లో మహాలక్ష్మి గ్రామైక్య మహిళా సమైక్య (మెప్మా) ద్వారా ఏర్పాటు చేసిన ఎరువులు, పురుగు మందుల, విత్తనాల దుకాణాన్ని కే కే మహేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు ఇతర స్వయం ఉపాధి యూనిట్ల



ను అందజేస్తున్నామని, ఇటీవల పెట్రోల్ బంక్ ప్రారంభించామని తెలిపారు.త్వరలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.జిల్లాలో మొత్తం 23 ఎరువుల దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నామని, ఇప్పటికే పలు దుకాణాలు ప్రారంభించామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన వ్యాపార అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం సమృద్ధి సాధించి రైతులకు మద్దతుగా నిలువాలని ఆకాంక్షించారు.రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మద్దతు పలకాలని కోరారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ స్వరూపా రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, మహిళా సంఘాల సభ్యులు మహిళలు స్థానిక నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం

**- 97 మంది బాల బాలికల సంరక్షణ - బాల కార్మికులతో పని చేయిస్తున్న 14 మందిపై కేసులు నమోదు**

**- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతమైందని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే వెల్లడించారు.ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ అనే కార్యక్రమాలను నిర్వహించి, తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చేలా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం కోసం ఈ సంవత్సరం జులై 1 నుండి 31 వరకు పోలీస్ శాఖ,చైల్డ్ వెల్ఫేర్,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్,చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, రెవెన్యూ, హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు బాల కార్మికులను గుర్తించామన్నారు. ప్రభుత్వేతర స్వచ్చంద సంస్థల భాగస్వామ్యంతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించి జిల్లా వ్యాప్తంగా 97 మంది బాలబాలికలను సంరక్షించామని ఆయన వెల్లడించారు. గుర్తించిన పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ కమిషన్ ముందు హాజరుపర్చడంతోపాటు వారి తల్లిదండ్రులను కౌన్సెలింగ్ నిర్వహించి పిల్లలను అప్పగించామని ఎస్పీ తెలిపారు.18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుని వారితో పని చేయిస్తున్న వారిపై 14 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు.తరుచూ బాలల చేత పనులు చేయిస్తున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. బాల కార్మికులను, వీధి బాలలపై ఏదైనా సమాచారం ఉంటే స్థానిక పోలీస్‌లకు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు.ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం చేయడానికి సహకరించిన అన్ని శాఖల అధికారులను,సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



# సిరిసిల్ల చేనేత మహిళకు కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు

**- రాష్ట్రంలోనే అవార్డుకు ఎంపికైన తొలి చేనేత కార్మికురాలు - రాజన్న సిరిపట్టు పీతాంబరానికి దక్కిన గౌరవం**

**- 45 రోజుల పాటు శ్రమించి చేనేత అద్భుతాన్ని సృష్టించిన రేఖ**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన చేనేత మహిళ కళాకారురాలు కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డుకు ఎంపికయ్యారు. చేనేత రంగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైనదిగా భావించే కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డుకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రా నికి చెందిన వెల్ది రేఖను ఎంపిక చేశారు. ఈ అవార్డుకు ఎంపికైన తొలి మహిళా చేనేత కార్మి కురాలు వెల్ది రేఖనే కావడం విశేషం.చేనేత రంగంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఖ్యాతిని ఖండాంతరాలకు వ్యాపింపజేసిన ప్రముఖ చేనేత కళాకా రుడు వెల్ది హరిప్రసాద్ సతీమణి రేఖ చేనేత మగ్గంపై సృష్టించిన రాజన్న సిరిపట్టు పట్టు పీతాంబరానికి ఈ అరుదైన గౌరవం దక్కింది.45 రోజులపాటు శ్రమించి చేనేత మగ్గంపై రూపొం దించిన పట్టుచీరను అధికారులు కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డుకు ఎంపిక చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఖ్యాతిని తెలియజేప్పేలా చేనేత దంపతులు హరిప్రసాద్,రేఖలు ఈ పట్టు పీతాంబరాన్ని నేశారు.48 ఇంచుల వెడల్పు,అయిదు మీటర్ల పొడవుతో కూడిన ఈ పట్టు చీరలో కాకతీయుల



శౌర్యానికి గుర్తు అయిన కమాన్‌తో పాటు వేములవాడ రాజన్న కోడె మొక్కులను సూచించే జరీబుటాలను పొందుప రిచారు. సిరిసిల్ల చేనేత పనితనానికి గుర్తుగా నూలు పడుతున్న మహిళ బొమ్మతో కూడిన జరీబుటాను పట్టుచీరపై నేసి అబ్బురపరిచారు. సిరిసిల్లకు చెందిన చేనేత కళాకారులైన వెల్ది హరిప్రసాద్,రేఖ దంపతులు గత దశాబ్ద కాలంగా చేనేత రంగంలో అద్భుతాలు సృష్టిస్తు న్నారు. నేత పరిశ్రమకు కేంద్రమైన సిరిసిల్ల ఖ్యాతిని ఇనుమడించేలా రాజన్న సిరిపట్టు చీరను రూపొందించారు. అంతేకాక చేనేత రంగంలో కనీ వినీ ఎరగని రీతిలో అగ్గిపెట్టెలో ఇమిడే పట్టుచీర, దబ్బనంలో దూరే పట్టుచీరతో పాటు జి 20 లోగోను మగ్గంపైనేసి సాక్షాత్ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంసలు సైతం అందుకున్నారు. ఇటీవల హైదరాబాద్ కేంద్రంగా జరిగిన మిస్ వరల్డ్ పోటీలలో సైతం చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ తన ప్రతిభను ప్రదర్శించారు. హరి ప్రసాద్ నేసిన చేనేత కళారూపాలను చూసి దేశ విదేశాలకు చెందిన సుందరీమణులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పోటీల సందర్భంగా జరిగిన ప్రదర్శనలో సైతం హరిప్రసాద్ వేసిన పలు పట్టు చీరలను వస్త్రాలుగా కుట్టి మిస్ వరల్డ్ పోటీ దారులు రాంప్ వాక్ చేశారు. అనుక్షణం చేనేత రంగంలో అద్భుతాలు సృష్టిస్తున్న హరి ప్రసాద్ దంపతులను కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డుకు ఎంపిక కావడం పట్ల పలువురు అభినందిస్తున్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా ప్రజా ప్రభుత్వం

**- మేడిపల్లి సత్యం...**

**సూర్య బోయినపల్లి**



చొప్పదండి నియోజకవర్గం బోయినపల్లి మండల కేంద్రానికి చెందిన గ్రామ పంచాయతీ సిబ్బంది కొత్తకొండ మల్లేశం మృతిచెందగా వారి కుటుంబాన్ని ప్రభుత్వం తరపున ఆదుకుంటామని హామీ ఇచ్చిన రెండు రోజుల్లోనే ఇచ్చిన మాట ప్రకారం యాభైవేల రూపాయల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేసిన చొప్పదండి శాసనసభ్యులు డా.మేడిపల్లి సత్యం.కార్యక్రమంలో తహసిల్దార్ నారాయణ రెడ్డి, ఎంపీడీవో బీమా జయశీల, కార్యదర్శి అనిల్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పదోన్నతులతో పాటు బదిలీలు చేపట్టాలి

**- ఇల్లంతకుంట మండల డిటిఎఫ్ డిమాండ్**

**సూర్య.ఇల్లంతకుంట**



ఉపాధ్యాయులకు పదోన్నతులతో పాటు బదిలీలు చేపట్టాలని ఇల్లంతకుంట మండల డిటిఎఫ్ డిమాండ్ చేసింది. శుక్రవారం మండలంలోని వివిధ పాఠశాలల్లో డిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన పూర్వ జిల్లా అధ్యక్షులు రాజేశ్వరరావు, శ్రీహరి మాట్లాడుతూ ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్మెంట్ లోపాలను సరిదిద్దాలన్నారు. ఉపాధ్యాయుల పదోన్నతులతోపాటు బదిలీలు వెంటనే చేపట్టాలని, 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని, పిఆర్‌సి, పెండింగ్ బిల్లులు,పెండింగ్ డీఏలను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల డిటిఎఫ్ అధ్యక్షులు తూముకుంట నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుద్దాల రమేష్, రాష్ట్ర కౌన్సిలర్ రామేశ్వర్ రెడ్డి, జిల్లా కౌన్సిలర్లు అశోక్ రెడ్డి, కృష్ణారెడ్డి మండల ఉపాధ్యక్షులు హరిప్రసాద్, స్వామిరెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

## ముచర్లలో అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు...

**- సెస్ డైరెక్టర్ గౌరీనేని నారాయణరావు**

**సూర్య గంభీరావుపేట**

నాణ్యమైన విద్యుత్తును అందించడమే లక్ష్యమని సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు అన్నారు.శుక్రవారం గంభీరావుపేట మండలం ముచ్చర్ల లో లో వొల్టేజి సమస్యకు 100కే వి అదనపు ట్రాన్స్ఫార్మర్ ను స్థానిక నాయకులు రైతులతో కలిసి ప్రారంభించారు. రైతులకు



నాణ్యమైన విద్యుత్ అందించడం కొరకు సెస్ లక్షల రూపాయల వ్యయంతో అదనపు ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ ఏ ఈ ఆనంద్, మాజీ సర్పంచ్ చెవుల మల్లేశం యాదవ్, మాజీ ఉపసర్పంచ్ రాఘవేందర్ రెడ్డి, శ్రీనివాస్, బాలా గౌడ్, కిషన్ శంకర్ రెడ్డి, నందా రెడ్డి, రాజలింగం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేరుగా లబ్ధిదారుల ఇంటికే సీఎంఆర్ఎఫ్ చెక్కులు...

**సూర్య బోయినపల్లి**

చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశానుసరం బోయినపల్లి మండలం కోదురుపాక గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారులు సింగిరెడ్డి మల్లవ్వకి నలభై ఎనిమిది వేల రూపాయల (48000) చెక్కును స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగుల వంశీ గౌడ్, రాకం రాజేష్, సట్టా తిరుపతి తదితరులున్నారు.





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల

శనివారం 2 ఆగస్టు 2025




# ఆలయాల్లో శ్రావణ శుక్రవారం సందడి

## - ఘనంగా కుంకుమ పూజలు - అమ్మ వారికి ఓడిబియ్యం సమర్పించిన భక్తులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మహిళలు, భక్తులు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకోగా ఆలయాలు శ్రావణ శుక్రవారం శోభను సంతరించుకున్నాయి. జగిత్యాల రూరల్ మండలం పొలాసలో 108 శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయంలో శుక్రవారం పెద్ద సంఖ్యలో మహిళలు అమ్మవారికి పూజలు చేసి ఓడిబియ్యం సమర్పించారు. శ్రీ లలితామాత ఆలయంలో ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో సుహాసినిలు లలితసాహస్ర నామ పారాయణం గావించి శ్రీ చక్రాలకు భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. జగిత్యాల పట్టణం చింతకుంట వద్ద శ్రీ



సూర్య ధన్వాంతరి దేవాలయంలో ధనలక్ష్మి సేవా సమితి ఆధ్వర్యంలో మాతలు అమ్మవారికి కుంకుమ పూజలు చేసి, పంచామృతాలతో అభిషేకం చేసి, లలితాసహస్ర నామ పారాయణం చేశారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం, చీరను ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు. అష్టలక్ష్మి దేవాలయం, శివాలయం, సహస్రలింగాల దేవాలయం, తదితర ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, చెల్లం స్వరూప, ఉటూరి కళ్యాణి, అర్చన, పాంపట్టి సులోచన,రంగ ప్రసన్న, ఆడెపు వనజ, అపర్ణ, ఆనంతుల అంజలి, పెద్ది అశ్విని,గట్టు భాగ్యలక్ష్మి, మహేందర్, రాజేష్, వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, అర్చకులు అజయ్ శర్మ, చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు స్వాతి, గీత, సంధ్య, జయ శ్రీ, అన్నపూర్ణ, తార, సుజాత, రమాదేవి, పుష్ప లత, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోని 30 వార్డులో శుక్రవారం ఇందిరమ్మ లబ్ధిదారులు సభ టాబస్సుమ్, దుమాల శ్రీనివాస్,నాసిమ్ ఫాతిమాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి ముగ్గు పోశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మైనారిటీ సీనియర్ నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజహిద్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దుమాల రాజ్ కుమార్, హౌసింగ్ ఏఈ మిన్హాజ్,వార్డు ఆఫీసర్ సంతోష్, మున్సిపల్ సిబ్బంది, ఫెరోజ్, శ్రీనివాస్, రమేష్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# రాయికల్ మండల ఏపీఎంగా నరహరి పదవి బాధ్యతలు

**సూర్య,రాయికల్**



రాయికల్ మండల ఐకెపి ఎపిఎంగా పోతు నరహరి శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. కాగా నరహరి కథలాపూర్ మండలం నుండి బదిలీపై రాయికల్ మండలకు ఏపీఎంగా రావడం జరిగింది.ఇక్కడ రాయికల్ ఏపియంగా పనిచేసిన రాజేష్ బదిలీపై నిర్మల్ జిల్లాకు వెళ్లడం జరిగింది. కాగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఏపీఎంకు సిబ్బంది పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.

# ముస్కాన్ ఎలెవెన్ విజయవంతం

## - జిల్లాలో 36 మంది బాల కార్మికులకు విముక్తి - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామనీ, ప్రస్తుతం చేపట్టిన ముస్కాన్ ఎలెవన్ విజయవంతమైనట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించామన్నారు.






ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం కోసం ఒక్కో సబ్ డివిజన్ పరిధిలో ఒక సబ్-ఇన్స్ పెక్టర్, ముగ్గురు కానిస్టేబుల్స్, ఒక మహిళ కానిస్టే బుల్‌ను ప్రత్యేకంగా కేటాయించి చైల్డ్ లైన్ తో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తని ఖీలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగం గా ఈ సంవత్సరం జులై 1 నుండి 31వరకు ఆపరేషన్ ముస్కాన్-XI కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది ఇందులో 36 మంది బాలకార్మికులను గుర్తించి CWC (చైల్డ్ వెల్ఫేర్ కమిటీ) ముందు హాజరుపరచడం జరిగింది. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్ములన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎవ రైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయిన వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం అందిం చాలని కోరారు. బాలకార్మికులుగా పెట్టుకున్న వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ ముస్కాన్-XI విజయవంతం చేయడం లో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# ఉద్యోగ విరమణ ఉద్యోగులకు సన్మానాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లాలో జులై నెలలో ఉద్యోగ విరమణ చెందిన పలువురు ఉద్యోగులను తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానాలు నిర్వహించారు.ఆ ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకి తమ అసోసియేషన్‌లో సభ్యత్వం కల్పించారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగులకు సత్వరంగా పెన్షనరీ ప్రయోజనాలు కల్పించాలని ప్రభుత్వంను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్,అసోసియేట్ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు వెలముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# కోమనపల్లికి భూ రికార్డుల నక్ష సేత్వార్ కల్పించిన కలెక్టర్

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ మండలం కోమనపల్లి గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా రీ సర్వే కోమనపల్లి గ్రామమునకు భూ రికార్డులు నక్ష సేత్వార్ జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ కల్పించారు.శుక్రవారం జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొమనపల్లి గ్రామం పైలట్ ప్రాజెక్ట్ (రీ-సర్వే)పై తెలంగాణ రాష్ట్ర సిసిఎల్ఎ కమిషనర్ లోకేష్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కొమనపల్లి గ్రామ రైతులతో ముఖా ముఖి చర్చించారు. పైలట్ ప్రాజెక్ట్ గురించి వారి యొక్క సూచనలు తెలుసుకోవడం జరిగినది. అట్టి గ్రామ రీ-సర్వే చేసినందుకు మా రికార్డు లేని గ్రామాలకు నక్షా, సేత్వర్ కల్పిస్తున్నందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.కలెక్టర్ ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేయు సమయంలో ఈ.ఈ ఇరిగేషన్, పంచాయతీ రాజ్ వారిని కెనాల్ రోడ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవిన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, జగిత్యాల, ఏ.డి సర్వే వెంకటరెడ్డి, తహసీల్దార్ సుజాత బీర్పూర్, ఈ.ఈ ఇరిగేషన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# రాయికల్ మండల ఇన్చార్జి తాసిల్దారుగా ఉదయ్ కుమార్

**సూర్య,రాయికల్**



రాయికల్ మండల ఇన్చార్జి తహసిల్దారుగా ఏం. ఉదయ్ కుమార్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు.రాయికల్ తహసిల్దారుగా పనిచేసిన నాగార్జున వ్యక్తిగత కారణాలతో సెలవు వెళ్లగా, ఆయన స్థానంలో ఉదయ్ కుమార్ ఇన్చార్జి తహసిల్దారుగా పదవి బాధ్యతలు చేపట్టారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి తమ వంతుగా కృషి చేస్తానని ఇన్చార్జి తహసిల్దార్ ఉదయ్ కుమార్ తెలిపారు.


# ప్రమాదం జరిగితే తప్ప స్పందించరా..?

## - విద్యుత్ అధికారుల తీరుపై గ్రామస్తుల ఆగ్రహం

## - కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభానికి తాడుతో రక్షణ

**సూర్య,రాయికల్**

మండలంలోని మైతా పూర్ గ్రామంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల గ్రామస్తులు భయాందోళనలకు గురవుతున్నారు.విద్యుత్ అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించడంతో గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని మూడవ వార్డులో విద్యుత్ స్తంభం చెడిపోయి,విద్యుత్ తీగల బరువుతో కూలిపోవడానికి సిద్ధంగా ఉండడంతో,దానిని సరి చేయాల్సిన విద్యుత్ అధికారులు పొడువాటి తాడుతో కట్టి వదిలేయడంతో అది ఏ క్షణాన కూలిపోయి ప్రజల ప్రాణాలను బలిగొంటుందోనని కాలనీవాసులు భయాందోళనలకు గురవుతున్నారు.ఇట్టి స్తంభాన్ని తొలగించి, నూతన స్తంభాన్ని ఏర్పాటు చేయాలని పలుమార్లు విద్యుత్ మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, అధికారులు పట్టించు కోవడంలేదని గ్రామస్తులు పేర్కొన్నారు.ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసినప్పుడల్లా విద్యుత్ స్తంభం తీగలు కిందికి వేలాడడం జరుగుతుందని, అలాగే విద్యుత్ స్తంభానికి కట్టిన తాడు సైతం క్షీణించిపోయి తెగడానికి సిద్ధంగా ఉన్న అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు తెలుపుతున్నారు.ప్రజల ప్రాణాలు పోతే తప్ప అధికారులు పట్టించుకోరా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబం ధిత ఉన్నత అధికారులు స్పందించి కూల డానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించి,దాని స్థానంలో బలమైన నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# పెద్దపల్లి

శనివారం 2 ఆగస్టు 2025 5


## ప్రజల కోసం పారిశుద్ధ్య కార్మికురాలిగా మారిన తాజా మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత

### -ఏడి చెత్త ఆడనే.. -క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టని అధికారులు
### -బల్దియా అధికారుల తీరుపై ధ్వజమెత్తిన నగునూరి సుమలత రాజు



**సూర్య-గోదావరిఖని:**
రామగుండం నగరానికి ఏమైంది.. ప్రతి నగరవాసి మదిలో తొలుస్తున్న ప్రశ్న ఇది. ఎక్కడికక్కడే పేరుకుపోతున్న వ్యర్థాలు.. దాడి చేస్తున్న దోమలు.. విజృంభిస్తున్న విష జ్వరాలు.. కుక్కల స్వైరవిహారం.. తడిపొడి చెత్త సేకరణలో వైఫల్యం..ఇలా చెప్పుకుంటూ పోతే.. ప్రతి అంశంలోనూ నిర్లక్ష్యం.. అలసత్వం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. రామగుండం బల్దియాలో పాలన గాడితప్పుతున్నదా అంటే గురువారం తాజా మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు ఏకంగా పాశుద్ధ్య కార్మికురాలిగా మారి తన డివిజన్ లో చెత్త సేకరణ చేపట్టడం చూస్తే అవుననే అనిపిస్తుంది. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో నివసిస్తున్న ప్రజలకు పూర్తి స్థాయిలో బల్దియా సేవలు సకాలంలో అందడం లేదని ఆరోపణలు గుప్పుమంటు న్నాయి. పరిసి ్థతులను చక్కదిద్దాల్సిన అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ప్రజారోగ్యం పై తీవ్రమైన ప్రభావం చూపే చెత్త సమస్యను పరిష్కరించడంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు విఫలం ఇక్కడి 25వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ చెత్త సేకరణకు సంబంధించిన వాహనాలు, పారిశుద్ధ్య కార్మికులు 25వ డివిజన్ కు రాకపోవడంతో ప్రజలు పలుమార్లు తన దృష్టికి తీసుకు రాగా అధికారులకు పలు మార్లు ఫిర్యాదులు చేసినా ఫలితం లేకుండ పోయిందని అన్నారు. ఇక చేసేది ఏమీ లేక స్వయంగా తన స్కూటీకి రెండు డబ్బాలను అమర్చుకొని చెత్త సేకరణ చేపట్టినట్లు ఆమె తెలిపారు. గత నెల రోజులుగా మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధి ంచిన పారిశుద్ధ్య కార్మికులు 25వ డివిజన్ లో చెత్త సేకరణకు రాకపోవడంతో తానే పరిశుద్ధ కార్మికురాలిగా మారాల్సిన పరిస్థితి వచ్చిందని వివరించారు. రోడ్లపై చెత్త కుప్పలుగా పేరుకు పోయి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోందని, ఇప్పటికే జ్వరాలు విజృంభిస్తున్న సమయంలో అధికారులు పూర్తిగా కమిషనర్కు అలవాటు పడి ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం గా వ్యవహరించడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాలు ప్రారంభమైనప్పటి నుంచి వీధులన్నీ చిత్తడిగా మారి, పాములు, విషపూరిత పురుగులు సంచరిస్తుండటంతో ప్రజలు తీవ్ర భయాం దోళనకు గురవుతున్నారని అన్నారు. 25వ డివిజన్ లోని పలు కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని, ఫాగింగ్ చేపట్టకపోవడం వల్ల దోమలు పెరిగి విష జ్వరాలు, వ్యాధుల బారిన ప్రజలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టక పోవడంతో క్రింది స్థాయి అధికారులు, సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకుల డివిజన్ లకు మాత్రమే అధికారులు పనిచేస్తున్నా రని, మిగతా డివిజన్ ల ప్రజలను విస్మరిస్తు న్నారని ఆరోపించారు. అధికారులు అధికార పార్టీ నాయకుల మెప్పుకోసం పనిచేయడం ఇకనైనా మానాలని హితువు పలికారు. 25వ డివిజన్ అభివృద్ధి, పారిశుద్యం విషయంలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఇంకా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని సుమలత హెచ్చరించారు. తాజా మాజీ కార్పొరేటర్ సుమలత రాజు చేపట్టిన ఈ వినూత్న నిరసన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. నిన్న మొన్నటి వరకు కార్పొరేటర్ గా బాధ్యతలు చేపట్టిన సుమలత ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేస్తుండడంతో ప్రజలు ఇదేనా ప్రజాపాలన అంటూ ఆగ్రహం వ్యక్తం చేయడం కనిపించింది.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- మండల పంచాయతీ అధికారి ఆరిఫ్ హుస్సేన్
**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉం డాలని మండల పంచా యతీ అధికారి ఆరిఫ్ హుస్సేన్ అన్నారు. శు క్రవారం ఆయన మండలం లోని తారుపల్లి, మీర్జంపేట్ గ్రామాలలో స్వచ్ఛ శు క్రవారం డ్రైడే కార్యక్ర మంలో భాగంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వచ్ఛ శుక్రవారం డ్రైడే కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఇంటింటికి తిరిగి తడి చెత్త మరియు పొడి చెత్త నిలువ చేసే విధానం, సీజనల్ వ్యాధు లు రాకుండా తీసుకో వాల్సిన ముందస్తు జాగ్రత్తలు గూర్చి వివరించి అవగాహన కల్పించారు. ప్రజలు తమ చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశు భ్రంగా ఉంచుకోవా న్నారు.గ్రామాలలోని నర్సరీలు, వైకుంఠధామాలు, ప్రభుత్వ కార్యాలయాలు, భవనాలు, రోడ్లు ,సెగ్రిగేషన్ షెడ్లు, అంగన్వాడి కేంద్రాలు, మంచినీటి చేతి పంపులు సందర్శించి గ్రామపంచాయతీ సిబ్బందికి, పంచాయతీ కార్యద ర్శికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్ర మంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ముత్యాల సందీప్, అంగన్వాడీ టీచర్లు రాజమణి, శ్రావణి, ఆశా కార్యకర్త రాధ, వివో ఏ లు కవిత, రజిత గ్రామాల పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు జిల్లా స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ,పీజీ కళాశాల మైదానంలో ఆదివారం సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ బాల, బాలికల సాఫ్ట్ బాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి భష బోయిన వాసు తెలిపారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఉదయం 9 గంటలకు హాజరుకావాలని,క్రీడాకారులు 01-01-2013 నుండి 31-12-2015 మధ్య జన్మించిన వారై ఉండాలని అన్నారు. ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులు ఆగస్టు 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు రాష్ట్రస్థాయి లో జరిగే పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

## ఈద కుటుంబానికి మాజీ సర్పంచుల పరామర్శ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ ఈద రాజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు ,కాగా 2013 నుండి 2018 లో సర్పంచ్ గా బాధ్యతలు నిర్వర్తిం చిన మాజీ సర్పంచులు శుక్రవారం ఈద రాజమ్మ భర్త మాజీ సర్పంచ్ ఈద సత్యనారాయణ రెడ్డిని తమ స్వగృహం గంగారంలో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈదరాజమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజమ్మ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈదవారి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో మాజీ సర్పంచులు జక్కే రవీందర్ గౌడ్, పనాస మల్లయ్య, అటికం శంకర్ గౌడ్, మాదాసు సతీష్, గొడుగు రాజ కొమురయ్య, ఎండి కలిమొద్దీన్, సిరికొండ కొమురయ్య, ముద్దసాని రాజయ్య, నాయకులు కీర్తి రాజయ్య, కూస సతీష్ తదితరులున్నారు.

## పర్యావరణాన్ని కాపాడడానికి తగిన చర్యలు తీసుకోండి

- కేంద్ర పర్యావరణ అడ్వైజర్, శాస్త్రవేత్త కె.తరుణ్ కుమార్
**సూర్య, సెంటినరీ కాలనీ**



గనుల విస్తరణలో పర్యావరణాన్ని కాపాడడానికి తగిన చర్యలు తీసుకో వాలని కేంద్ర ప్రభుత్వ పర్యావరణ అడ్వైజర్, శాస్త్రవేత్త హైదరాబాద్ రీజియన్ కె.తరుణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా లో పర్యటించారు.ముందుగా జి.ఎం కార్యాలయం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, కార్పొరేట్ ఎన్విరాన్మెంట్ విభాగం జనరల్ మేనేజర్ బానోత్ సైదులు లతోపాటు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో వివిధ గనులలో, ఏరియాలో పర్యావరణాన్ని కాపాడేందుకు తీసుకుంటున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారికి వివరించారు. అనంతరం రామగుండం కోల్ మైన్ ఏర్పాటు కోసం సర్టిఫైడ్ కాంప్లాన్స్ రిపోర్టు లో భాగంగా జీడీకే-10 ఇంక్లైన్, అడ్రి యాల లాంగ్ వాల్, ఓ.సి.పి-2 ఉపరితల గనులను సందర్శించి గనుల విస్తరణలో పర్యావరణాన్ని కాపాడేందుకు చేస్తున్న పనులను పరిశీలించారు. అడ్రియాల లాంగ్ వాల్ గని ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్ర మంలో ఎస్వోటు జీఎం యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి. హెచ్.వెంక టరమణ, జంగేటి రాజశేఖర్, కె.జనార్దన్, ఎన్విరాన్మెంటల్ డిజిఎం పి.రా జారెడ్డి, ఏరియా సర్వే అధికారి జనార్దనరెడ్డి, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, మేనేజర్లు కె.వి.రామరావు, సునీల్ కుమార్, సుధాకర్, అధికారులు కిషన్, రవి కిరణ్, సురేష్, మేఘన, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### ఆరెంద రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన
## నాబార్డ్ వాతావరణ నిర్ధారణ పథకం ప్రాజెక్ట్

- ఆరెందలో ప్రాజెక్టు పనులను సందర్శించిన నాబార్డ్ అసిస్టెంట్ మేనేజర్ సల్మాన్ ఖాన్
- నాబార్డ్ సేవలను అభినందిస్తున్న రైతన్నలు
**సూర్య మంథని**



రైతుల జీవితాల్లో నాబార్డ్ వాతా వరణ నిర్ధారణ పథకం ప్రాజెక్ట్ వెలుగులను నింపు తుందని నాబార్డ్ రీజినల్ ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ సల్మాన్ ఖాన్ తెలిపా రు.పెద్దపెల్లి జిల్లా మంథని మండలంలోని ఆరెంద గ్రామంలో వాతావరణ నిర్ధారణ పథకం పనులను నాబార్డ్ రీజినల్ ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ సల్మాన్ ఖాన్ ప్రాజెక్టు కంప్లిషన్ రిపోర్ట్ పీసీఆర్ శు క్రవారం సందర్శించారు. ఈ మూడు సంవత్సరాల కాలంలో రైతులకు వాతావరణ నిర్ధారణ పథకం ద్వారా అమలు చేసిన కార్యక్రమాలను పందిరి కూర సాగు డ్రిప్పులు, అగ్రిటూల్బ్యాంకు ఫారం ఫండ్స్ స్ప్రింక్లర్స్, అకౌంట్ బుక్స్ వెరిఫికేషన్ చేశారు.ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ సిస్టం సమీకృత వ్యవసాయ పద్ధతులను జీరో బడ్జెట్ నేచురల్ ఫామింగ్,విడబ్ల్యు సి కమిటీ సమావేశం లో వి డబ్ల్యు సి వారితో మాట్లాడారు.వారు నాబార్డ్ ద్వారా లబ్ధి పొంది మాయొక్క ఆదా యాన్ని రెట్టింపు చేసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్ర మం ద్వారా రైతుల యొక్క ఆర్థిక అభివృద్ధి చెందినారని వీడబ్ల్యు సి కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శిపెండ్లి సంపత్ కుమార్,జనవికాస కోఆర్డినేటర్ పెసరి రాజు,ట్రైనింగ్ కోఆర్డినేటర్ మనీషా,వి డబ్ల్యు సి కమిటీ సభ్యులు మొదలగు వారు పాల్గొన్నారు.

## గ్రామాల్లో స్వచ్ఛత పాటించాలి

**సూర్య ఎలిగేడు**



గ్రామాల్లోని అందరూ స్వచ్ఛత పాటిం చాలని ఎంపీడీవో భాస్కరరావు పేర్కొన్నారు.ఎలిగేడు మండలములోని అన్ని గ్రామాలలో స్వచ్ఛ శుక్రవారం కార్యక్రమాలు నిర్వహించారు. సుల్తాన్ పూర్, లోకపేట గ్రామాలలో స్వచ్ఛాతపై అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకో వాలని , తడి ,పొడి చెత్త వేరు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ స్థాయి సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, వీ వో ఏ లు,గ్రామ పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన జనక్ ప్రసాద్

- సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి
- అబద్ధపు ప్రచారాలతో కార్మికులను మోసం చేస్తున్న ఏఐటియుసి
- ఐఎన్ టియుసి నేత బి. జనక్ ప్రసాద్



**సూర్య-గోదావరిఖని**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శుక్రవారం హైదరాబాదులో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్, ఐఎన్ టియుసి నేత బి.జనక్ ప్రసాద్ ప్రత్యేకంగా కలిసి సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా మారుపేర్ల మార్పిడి, సొంతింటి కల, పేర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ రద్దు, కార్మికుల, సూపర్వైజర్ల ఆశలను ఆడి ఆశలు చేస్తున్న మెడికల్ బోర్డును ప్రక్షాళన చేయాలని, గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణి అత్యుత్తమ ఉత్పత్తిని సాధించి లాభాలు గడించడం జరిగిందని, కార్మికులకు వెంటనే 35 శాతం లాభాల వాటాను ప్రకటించాలని ముఖ్యమంత్రిని కోరారు. ముఖ్యమంత్రిని కలిసిన అనంతరం జనక్ ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ విస్తరించి ఉన్న 11 నియోజకవర్గాల్లో కార్మికులు, వారి కుటుంబాలు కాంగ్రెస్ పార్టీకి అగ్ర తాంబూలం ఇచ్చారని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి సింగరేణి కార్మికులు కృషి ఎంతగానో ఉంది అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై సింగరేణి కార్మికులు ఎంతో నమ్మకం, విశ్వాసం తో ఉన్నారని, కార్మికుల సమస్యలను చర్చించిన అనంతరం వాటి పరిష్కారానికి కృషి చేస్తానని సీఎం హామీ ఇచ్చినట్లు ఆయన చెప్పారు. త్వరలోనే ఇంధన శాఖ మంత్రి, ఉపముఖ్యమంత్రి తో సింగరేణికి సంబంధించిన అధికారుల సమావేశాన్ని ఏర్పాటు చేసి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని అక్కడే ఉన్న అధికారులకు ఆదేశాలకు జారీ చేసినట్లు తెలిపారు. అదే విధంగా గురువారం సింగరేణి డైరెక్టర్లతో సమావేశమైన జనక్ ప్రసాద్ మెడికల్ బోర్డులో వచ్చిన ఫలితాలు చాలా దారుణంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తొమ్మిది నెలల నుండి జీతాలు కోల్పోయి కళ్ళల్లో వత్తులు వేసుకొని ఎదురుచూస్తున్న కార్మికులకు, వారి కుటుంబాలకు తీవ్ర అన్యాయం జరిగిందని, ప్రస్తుతం ఉన్న మెడికల్ బోర్డు విధానం సరిగా లేదని దీనిని పూర్తిగా ప్రక్షాళన చేసి అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికుడు దరఖాస్తు చేసుకుంటే వెంటనే అన్ఫిట్ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఏఐటియుసి నాయకత్వం కలబొల్లి మాటలు చెప్పి కార్మిక లోకాన్ని వంచించాలని చూస్తోందని, మొన్నటికి మొన్న స్ట్రక్చర్డ్ సమావేశంలో మైనింగ్ స్టాప్ ఉద్యోగులు అండర్ గ్రౌండ్ మెడికల్ ఆన్ఫిట్ అయితే సర్ఫేస్‌లో సూటబుల్ జాబ్ ఇవ్వడానికి యాజమాన్యం ఒప్పుకుందని స్వీట్లు పంచి సంబరాలు జరిపారని కానీ, ఇవాళ వచ్చిన మెడికల్ బోర్డు ఫలితాల్లో అండర్ గ్రౌండ్ లో అన్ ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్ ఉద్యోగిని సర్ఫేస్‌లో జనరల్ అసిస్టెంట్‌గా నియమిస్తూ ఉత్తర్వులు యజమాన్యం ఇచ్చిందని దీనికి ఏఐటియుసి నాయకత్వం ఏం సమాధానం చెపుతుందని ప్రశ్నించారు. అబద్ధపు ప్రచారాలను మోసాలను తిప్పికొట్టాలని కార్మిక సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ సింగరేణి కార్మికులకు అండగా ఉంటున్న సంఘమేదో ఇప్పటికైనా కార్మికలోకం గుర్తించాలని, ఐఎన్టీయూసీకి అండగా నిలవాలని జనక్ ప్రసాద్ కోరారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

- రాష్ట్ర వైద్య ఆరోగ్య సంచాలకులు డాక్టర్ బి రవీంద్ర నాయక్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



రాష్ట్ర వైద్య ఆరోగ్య సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్ జగిత్యాల జిల్లాలోనీ ప్రధాన హాస్పిటల్‌ను శక్రవారం సందర్శించారు. ఆయనకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం జి కృష్ణమూర్తి పుష్పగుచ్చం అందిచి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అఫ్ పబ్లిక్ హెల్త్ రవీంద్రనాయక్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో రూపొందించిన వివిధ కార్యక్రమాలు, క్షేత్రస్థాయిలో అమలు, ప్రత్యక్షంగా పర్యటించి తెలుసుకొంటూ, తగిన చర్యలు తీసుకోవడం ఈ పర్యటన యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఆసుపత్రిలో వసతులు,మందుల వివరాలు పరిశీలించారు. పలువురు రోగులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ప్రోగ్రాం అధికారులతో జిల్లలో అమలు చేస్తున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాల గూర్చి సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగ కాలానుగున వ్యాధుల పట్ల సంసిద్ధత ప్రతిరోజు వస్తున్న ఓపి వివరాలు అందులో జరంతో బాధపడుతున్నటువంటి వ్యక్తులు యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రులలో అందుతున్న ల్యాబ్ సేవలు ప్రసవాల గూర్చి తెలుసుకున్నారు. గవర్నమెంట్ ఆసుపత్రుల్లో జరిగే ప్రసవల్లో 75 శాతం సిజేరియన్ కానుపులతో జగిత్యాల జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానం లో ఉందని దీనిని తగ్గించి సాధారణ ప్రసవాలు అయ్యేలా గర్భవతులను ప్రోత్సహించవలేనని పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రాల్లో అందుతున్న వివిధ ఆరోగ్య సేవల విషయంలో పూర్తి సంతృప్తి వ్యక్తపరుస్తూ, సేవలను మరింత మెరుగు పరుచాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవ సేవలను మెరుగు పరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ డాక్టర్ సుమన్, ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఏ శ్రీనివాస్, డాక్టర్ జైపాల్ రెడ్డి, డా. అర్చన, యన్ హెచ్.యం డి.పి.ఓ టి రవీందర్, ఎ ఎం.ఓ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో అత్యధిక యూరియా

- సింగిల్ విండో చైర్మన్ తిరుపతి రెడ్డి

**సూర్య మెట్‌పల్లి**



గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత రాష్ట్రంలో అత్యదిక యూరియా సరఫరా చేస్తుందని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ యూరియా సరఫరా కావడం లేదని అనవసరమైన మాటలు మాట్లాడుతున్నాడని అలాంటి బట్ట కాల్చి మీద వేసే మాటలు మానుకోవాలని సింగిల్ విండో చైర్మన్ కొమిరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో సొసైటీ ద్వారా ప్రతి గ్రామానికి సరిపడా యూరియాను సరఫరా చేస్తున్నామని. యూరియా సరిపోవడం లేదని ఆరోపిస్తున్న ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు విసిరిన సవాలును స్వీకరించి చర్చకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజి రెడ్డి, పట్టణ కిషన్ సేల్ పట్టణ మండల అధ్యక్షులు పిడుగు తిరుపతిరెడ్డి, కొమ్ముల సంతోష్ రెడ్డి, డైరెక్టర్ గాజా రాజారెడ్డి, ఇబ్రహీంపట్నం ఏఎంసీ వైస్ చైర్మన్ వెంకటరెడ్డి,బండి ప్రశాంత్, రవీందర్ రెడ్డి నాయిని సురేష్ గౌడ్,బత్తుల భరత్, మహేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరిత గతిన పూర్తి చేయాలి

- మండల ప్రత్యేక అధికారి గౌతమ్ రెడ్డి

**సూర్య,రాయికల్**



ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా సీఈవో.మండల ప్రత్యేక అధికారి గౌతమ్ రెడ్డి అన్నారు. మండలంలోని అలీపూర్ గ్రామాన్ని సందర్శించడం జరగింది. ఈ సందర్భంగా ఆయన ఇందిరమ్మ ఇళ్లు ముగ్గులు పోసి, పనులు వేగవంతం చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.అలాగే గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను సందర్శించి, విద్యార్థుల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అందజేస్తున్న ఆహార పదార్థాలను, వంట సామాగ్రిని తనిఖీ చేసారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపనికి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందజేయాలని,పాఠశాలలో సానిటేషన్ పనులు చేపట్టాలని సంబంధిత ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి చిరంజీవి,పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు

- కమీషనర్ ప్రఫుల్ దేశాయ్

**సూర్య కరీంనగర్**




కరీంనగర్ నగరంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ సూచించారు. శుక్రవారం లక్ష్మీనగర్‌లో పారిశుధ్య పనుల పరిశీలన సందర్భంగా, నీటి గుంటలో గంబూజియా చేపలను వదిలి దోమల నియంత్రణకు చర్యలు చేపట్టారు. వర్షాల తర్వాత దోమల పెరుగుదల నేపథ్యంలో అన్ని డివిజన్లలో స్ప్రే, ఫాగింగ్, బ్లీచింగ్ చేయాలని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించి, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. విలీన గ్రామాల డివిజన్లలో ప్రత్యేక దృష్టి పెట్టాలని, పబ్లిక్ టాయిలెట్ల పరిశుభ్రతకూ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ వేణుమాధవ్ సహా పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిబంధనలు సడలించాలని కమిషనర్‌కు వినతి

**సూర్య, హుజురాబాద్**



నిరుపేదలు గతంలో తమ సొంత స్థలంలో బేస్ మెంట్ నిర్మాణం చేసుకున్న వారికి కూడా ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అవకాశం కల్పించాలని, నిబంధనలు సడలించాలనీ కోరుతూ శుక్రవారం ప్రజా సంఘాల నాయకులు మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఇంటి నిర్మాణం కోసం అప్పులు తీసుకుని వచ్చి బేస్ మెంట్ వరకు కట్టుకున్నారని, వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అవకాశం లేదని అన్నారు. దీని వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందలేక పోతున్నారని, అటువంటి వారికి సడలింపు ఇవ్వడం ద్వారా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం,ఎండి. ఖాలిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళ ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన మాజీ మేయర్

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ 33వ డివిజన్ భగత్ నగర్ లోని చైతన్య యూత్ క్లబ్ భవనంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ ఉచిత వైద్య శిబిరాన్ని బిజెపి నాయకులు, మాజీ మేయర్ వై.సునీల్ రావు సందర్శించారు. ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. వైద్య సిబ్బందిచే మాట్లాడి పలు సూచనలు చేశారు. మెడికల్ క్యాంపులో మహిళలకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, వైద్య సిబ్బంది, డివిజన్ మహిళలు చైతన్య యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ కన్యకా పరమేశ్వరి దేవికి సామూహిక కుంకుమ పూజలు

**సూర్య మంథని**



186 మంది మహిళలతో మంథనిలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా కన్యకా పరమేశ్వరి అమ్మవారిని సామూహికంగా మహిళలంతా పూజిస్తూ భక్తితో కుంకుమ పూజలు నిర్వహించారు. దేవాలయ కమిటీ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్తా మరియు మంథని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎల్లంకి వంశీ, మహిళా అధ్యక్షురాలు రాచర్ల తిరుమల, కమిటీ సభ్యుల అందరి సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు నలుమాచు ప్రభాకర్, వోల్లాల సత్య నారాయణ, కొమురెల్లి విజయకుమార్, ఇల్లెందుల కిషోర్ కుమార్, రావి కంటి మనోహర్, అధిక సంఖ్యలో మహిళలు, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సేవలు వినియోగించుకోవాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య, తిమ్మాపూర్**

గర్భిణీలు, బాలింతలు అంగన్వాడీ సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. శుక్రవారం తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. అంగన్వాడి కేంద్రంలో పోషణ ఆరోగ్య దినం సందర్భంగా మూడు సంవత్సరాల లోపు పిల్లలకు బాలామృతం, గ్రుడ్లు పంపిణీ చేశారు. ప్రీ స్కూల్ పిల్లలతో మమేకమై వారితో ముచ్చటించారు. ప్రీస్కూల్ కార్యక్రమాలను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రానికి హాజరైన బాలింతలు, గర్భిణీలతో మాట్లాడుతూ అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఇక్కడ ఇస్తున్న పోషకాహారాన్ని స్వీకరించాలని, పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని కోరారు. అంగన్వాడీ కేంద్ర పరిధిలో నిర్వహిస్తున్న శుక్రవారం సభకు హాజరై మహిళలకు



అందజేస్తున్న సేవలను గురించి తెలుసుకోవాలని తెలిపారు. పిల్లల పోషణ, ఆరోగ్యంపై అంగన్వాడీలో ప్రత్యేక శ్రద్ధ ఉంటుందని తెలిపారు. సిలబస్ ప్రకారం ప్రీస్కూల్ కార్యక్రమాలు నిర్వహించాలని అంగన్వాడీ సిబ్బందిని ఆదేశించారు.

**- ప్రాథమికోన్నత పాఠశాల సందర్శన**

నుస్తులాపూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. పలు తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులను నేలపై కూర్చోబెట్టడం పట్ల ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులను బెంచీలపై లేదా మ్యాట్లపై కూర్చోబెట్టాలని సూచించారు. సిలబస్ ప్రకారం విద్యను బోధించాలని, తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థుల ప్రగతి నివేదికను తెలియజేయాలని అన్నారు. బుధవారం బోధనను విధిగా అమలు చేయాలని పేర్కొన్నారు. కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, సిడిపిఓ శ్రీమతి, ఎంఈఓ శ్రీనివాస్ ఉన్నారు.



# తల్లిపాల ప్రాముఖ్యతను విస్తృతంగా ప్రచారం చేయాలి

**- అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**సూర్య, కరీంనగర్**

ఈ నెల ఒకటి నుండి 7 వరకు నిర్వహించనున్న తల్లిపాల వారోత్సవాలలో తల్లిపాల ప్రాముఖ్యతను విస్తృతంగా ప్రచారం చేయాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల నిర్వహణ సమన్వయ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ ఐసిడిఎస్, ఆరోగ్య శాఖ సమన్వయంతో అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆరోగ్య, పోషన్ అభియాన్ సిబ్బంది తల్లిపాల ప్రాధాన్య తను వివరించాలని అన్నారు.



వారోత్సవా ల్లో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు సందర్శించి గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యం తెలియజేయాలని, ముర్రుపాల ప్రాధాన్యత వివరించాలని అన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతను వివరించే పోస్టర్లు బ్యానర్లు ప్రదర్శిం చాలని, అవగాహన కార్య క్రమాలు ఏర్పాటు చేయా లని అన్నారు. గ్రామాల్లో, వార్డుల్లో అన్నప్రాసన, అక్షరాభ్యాసం, సీమంతం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ తల్లిపాల ప్రాముఖ్యతను వివరిం చాలని తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లో ఇంటింటికి పర్యటిస్తూ తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేయాలని అన్నారు. ఈ సందర్భంగా వారోత్సవాల పోస్టర్లు ఆవిష్కరించారు.




**- సంరక్షణ కేంద్రాల్లోని పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డులు**

జిల్లాలోని వివిధ చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్లో ఉంటున్న 148 మంది పిల్లలకు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ కార్డులను అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్డుల ద్వారా పిల్లలు రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్య సేవలను పొందవచ్చు. వీరికి ఎటువంటి రేషన్ కార్డు లేకపోవడంతో అధికారులు ఆరోగ్యశ్రీ కార్డును అందజేశారు. సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, మెప్మా పీడీ వేణుమాధవ్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, సిడబ్ల్యుసి చైర్పర్సన్ ధనలక్ష్మి, డిసిపిఓ పర్వీన్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, పీవో శాంత ఐసిడిఎస్, ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

## వంద రోజుల పారిశుద్ధ్య పనులను డిప్యూటి డైరెక్టర్ వి.సాయినాథ్ తనిఖీ

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో జరుగుతున్న 100 రోజుల పారిశుద్ధ్య పనులను శుక్రవారం మున్సిపల్ డిప్యూటి డైరెక్టర్ వి.సాయినాథ్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలో జమ్మికుంట రోడ్ లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను, మొక్కల పెంపకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఒక మొక్కను నాటారు. అనంతరం మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి జరుగుతున్న పనులను ఆయన మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య ను అడిగి తెలుసుకున్నారు. హుజురాబాద్ మున్సిపాలిటికి పారిశుద్ధ్యం కోసం వచ్చిన నిధులను ఎలా ఖర్చు చేస్తున్నారు అనే విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛ భారత్ పథకంలో భాగంగా హుజురాబాద్ కు 1.73 లక్షల రూపాయలు మంజూరయ్యాయని, వాటిని ఖర్చు చేస్తే మరిన్ని నిధులు మంజూరు అవుతాయని అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఉద్యోగులతో సమావేశమై పారిశుద్ధ్య పనుల ప్రగతిని తెలుసుకున్నారు. పారిశుద్ధ్య పనులపై ప్రజలలో మరింత అవగాహన పెంచాలని, తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా చేసి మున్సిపల్ కార్మికులకు ప్రజలు అందించే విధంగా వారిలో అవగాహన పెంచాలని అన్నారు. మున్సిపల్ పార్కుకు వచ్చే ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేందుకు టాయిలెట్స్ నిర్మించాలని కమిషనర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య, మేనేజర్ భూపాల్ రెడ్డి, పలువురు అధికారులు, ఉపాధ్యాయులు బి. తిరుమల, ఆసియా, శోభారాణి, స్వామి రావు, సదానందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరీంనగర్- మంచిర్యాలకు ఈ బస్సులు ప్రారంభం

**సూర్య, చొప్పదండి**

కరీంనగర్ నుండి మంచిర్యాల వయా లక్షెట్టిపేట చొప్పదండి మీదుగా ఆగస్టు 1 నుంచి 4 ఎలక్ట్రికల్‌బిఎక్స్ప్రెస్ బస్సులను ప్రారంభించినట్లు కరీంనగర్ 2 డిపో డిఎం ఎం. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ నుండి మొదటి బస్సు ఉదయం 05.00 గం.లకు బయలు దేరుతుందని, అలాగే సాయంత్రం 18.10 గం.ల వరకు ప్రతి 30 నుంచి 45 ని.లకు ఒక బస్సు నడుస్తుందన్నారు. ప్రయాణీకులుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




## ట్రిబుల్ ఐటీ సాధించిన విద్యార్థికి అభినందనలు

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థి దీకొండ యశ్వంత్ మహబూబ్ నగర్ లోని ట్రిపుల్ ఐటీలో సీటు సాధించినట్లు హెచ్ ఎం వైద్యుల రాజిరెడ్డి తెలిపారు. చొప్పదండి మండలం లోని ప్రభుత్వ పాఠశాలల నుండి ట్రిబుల్ ఐటీ సీటు సాధించిన ఏకైక విద్యార్థి అశ్వంత్ అని హెచ్ ఎం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వంత్ చురుకైన, క్రమశిక్షణ గల నిరుపేద విద్యార్థి అని ఇష్టంతో చదువుడం వల్ల తను అనుకున్న లక్ష్యాన్ని సాధించాడన్నారు. అశ్వంత్‌ని ఆదర్శంగా తీసుకుని ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అశ్వంత్ భవిష్య త్తులో ఉన్నత శిఖరాలను అధిరో హించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, జలపతి పాల్గొన్నారు.


## ప్రకటన

చెప్యాల సరిత w/0 లేట్ శ్రీనివాస్, 3-5-18/1 శాంతినగర్ సిరిసిల్ల అను నేను పత్రిక ముఖంగా తెలియజేయునది ఏమనగా నా కుమారుని పేరు చెప్యాల బన్నీ s/o లేట్ శ్రీనివాస్‌గా పాఠశాల రికార్డులలో పొరపాటున నమోదు అయింది. నా కుమారుడి అసలు పేరు చెప్యాల ధీరజ్ కుమార్ s/o లేట్ శ్రీనివాస్. నా కుమారున్నీ చెప్యాల బన్నీ మరియు చెప్యాల ధీరజ్ కుమార్ అనే రెండు పేర్లతో పిలుస్తూ ఉన్నాము. పై రెండు పేర్లు నా కుమారునివే అని తెలియజేస్తున్నాను.

**ఇట్లు**
**చెప్యాల సరిత,**
W/o **లేట్ శ్రీనివాస్,**
Ph. no. **9949022210.**

## గమనిక

క్లాసీఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


## విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను అందించాలి

**- ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి**

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**సూర్య, సారంగాపూర్**



విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను అందించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం సారంగాపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. కస్తూర్బా గాంధీ విద్యాలయం పాఠశాలలో ఎనిమిదవ తరగతిలో విద్యార్థులకు గణిత బోధన విధానాన్ని టీచర్ గా వ్యవహరించి పాఠాలు బోధించారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు లీనరీ ఈక్వేషన్స్‌పై సమస్యలకు సాధన బోర్డుపై చేసి సమాధానములను తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ అడిగిన ప్రశ్నలకి విద్యార్థులు చురుకుగా సమాదానాలు చెప్పారు. బ్రైటర్ మైండ్ క్లాస్ విని విద్యార్థులు కళ్లకు గంతలు కట్టుకొని రంగులను గుర్తించడం, ఒక అపరిచిత వ్యక్తి తను వేసుకున్న దుస్తులను సైతం రంగులను గుర్తు పట్టారు. ఈ సందర్భంగా విద్యార్థిని కలెక్టర్ అభినందించారు. పరిసరాల పరిశుభ్రత తప్పకుండా పాటించాలన్నారు. విద్యార్థులకు మంచి రుచికరమైన భోజనం అందించి, పాఠశాలలో కిచెన్ గార్డెన్, పరిసరాలను పరిశీలించి అన్ని వసతులు బాగుండేలా చూడాలని స్పెషల్ ఆఫీసర్ వీణ ను ఆదేశించారు. ఉపాధ్యాయులు తప్పకుండా సమయపాలన పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, జిల్లా విద్యాధికారి రాము నాయక్, తహసిల్దార్ వహిదుద్దీన్, ఎంపీడీవో చౌదరపు గంగాధర్, రెవిన్యూ పరిశీలకులు వెంకటేష్, మండల విద్యాధికారి కిషోర్, పాల్గొన్నారు.



# అమ్మ పాలు.. అమృతం

## - ముర్రు పాలు పిల్లల ఆరోగ్య భద్రతకు పునాది.

## - ఆగస్టు ఒకటి నుండి 7 వరకు తల్లిపాల వారోత్సవాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

మహిళా శిశు సంక్షేమ, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖల సమన్వయంతో ప్రతి ఏడాది ఆగస్టు ఒకటి నుంచి ఏడు వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తారు. ఆగస్టు ఒకటి శుక్రవారం నుంచి మండల సెక్టార్ అంగన్వాడి కేంద్రాల పరిధిలో తల్లిపాల విశిష్టతపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. తల్లిపాలు శిశువులకు ఒక సంజీవిని లాంటివని జన్మించిన గంటలోపు శిశువులకు తల్లిపాలు తాగించడం ప్రారంభించి ఆరు నెలల వరకు కొనసాగించాలి. ముర్రు పాలు శిశువుకు పాలిచ్చే తల్లులకు ఎన్నో ప్రయోజనాలు అందిస్తాయి. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే నివేదిక ప్రకారం రాష్ట్రంలో సగటున తల్లిపాలు 67 శాతం మంది మాత్రమే శిశువుకు పుట్టిన గంటలోపు తాగిస్తున్నారని గుర్తించారు ఆరు నెలల పాటు కేవలం తల్లి పాలు మాత్రమే ఇస్తున్న తల్లులు కేవలం 40 శాతం మంది మాత్రమే ఉన్నారని నివేదిక తేల్చింది. ఆరు నెలల నుంచి రెండేళ్ల వయస్సు వరకు తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారాన్ని 8.3 శాతం తల్లులు మాత్రమే ఇస్తున్నారని ఈ వివరాలను జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు గురువారము పంపినట్లు సమాచారం. తల్లిపాలకు ప్రాధాన్యం ఇవ్వండి అనే అంశంతో ఆగస్టు మొదటి నుంచి ఏడు వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఐసిడిఎస్ ప్రాజెక్టుల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో నిర్వహించేందుకు సన్నద్ధం చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

**- జిల్లాలో 1858 మంది గర్భవతులు.**

పెద్దపల్లి జిల్లాలో గర్భవతులు 1858 మంది మహిళలు ఉన్నారు అందులో కాల్వ శ్రీరాంపూర్ లో 92 మంది ఉన్నారు. బాలింతలు జిల్లాలో 1150 మంది ఉండగా అందులో కాల్వ



శ్రీరాంపూర్ లో 69 మంది మహిళలు ఉన్నారు. అదేవిధంగా 0-6 నెలలు చిన్నారులు జిల్లావ్యాప్తంగా 1010 ఉండగా అందులో కాల్వ శ్రీరాంపూర్ లో 64 మంది, జిల్లావ్యాప్తంగా 7 నెలల నుండి 3 సంవత్సరాలు లోపు చిన్నారులు 7959 ఉన్నారు అందులో కాల్వ శ్రీరాంపూర్ లో 400 ఉన్నారు, 3 నుండి 6 సంవత్సరాలలోపు పిల్లలు జిల్లాలో 7168 ఉన్నారు అందులో కాల్వ శ్రీరాంపూర్లో 277 చిన్నారులు ఉన్నట్లు సిడిపిఓ అధికారి కవిత తెలిపారు.

**- అమ్మ పాలు అమృతం.**

పసుపు పచ్చటి ముర్రు పాలు (కొలస్ట్రాల్) బిడ్డ ఎదుగుదలకు కావలసిన అన్ని పోషకాలు ఉంటాయి. విటమిన్ ఏ, కే విటమిన్లు ఖనిజాలు ప్రోటీన్లు కార్బోహైడ్రేట్లు కొవ్వు పదార్థాలు సమతుల్యంగా ఉంటాయి ఇవి శిశువుకు మొదటి వ్యాధి నిరోధక టీకాగా పనిచేస్తూ జీర్ణ క్రియను సులభతరం చేస్తాయి. బిడ్డను కామెర్ల వ్యాధి నుంచి రక్షిస్తాయి పిల్లల జీర్ణాచయాన్ని శుభ్రపరుస్తాయి బిడ్డకు ఆరు నెలలు నుండే వరకు తల్లిపాలు తప్ప ఏ ఆహార ద్రవ పదార్థాలు పట్టకూడదు తల్లి రొమ్ముతో మిలియన్ల సంఖ్యలో పాల ఉత్పత్తి గ్రంధులు ఉంటాయి బిడ్డ ఎంత ఎక్కువగా పాలు తాగగలిగితే అన్ని ఉత్పత్తి అవుతాయి బిడ్డ పాలు తాగడం ఆపేస్తే ఉత్పత్తి తగ్గుతుందని వైద్యులు సూచిస్తున్నారు.

**- నిర్వహణ ఇలా.**

ఆగస్టు 1న జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు స్థాయిలో అంగన్వాడీ టీచర్లకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై అవగాహన. రెండేళ్లలోపు పిల్లల పోషణ, గృహ సందర్శన చేసి గృహిణులకు ఆరోగ్య సలహాలు ఇవ్వడం. ఆగస్టు రెండు న తల్లిపాల ప్రాధాన్యంపై కుటుంబ సభ్యులకు అవగాహన, ప్రసూతి ఆసుపత్రుల సందర్శన, గంటలోపు తల్లిపాలను ప్రారంభించేలా ప్రోత్సహించడం పోస్టర్ల ప్రదర్శన వ్యక్తిగత గౌరవం పై అవగాహన కల్పిస్తారు. నాలుగున అన్నప్రాసన ఆహారము రెండేళ్ల వరకు తల్లిపాలు కొనసాగించడం పై అవగాహన, ఐదున 6-24 నెలల పిల్లల తల్లులకు తల్లిపాల పద్ధతులు పోచనా లోపాలున్న పిల్లల కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ చేస్తారు. 7న స్వయం సహాయక సంఘాల బృందాల మద్దతు కోసం సమావేశాల ఏర్పాటు.

**తల్లిపాలు అన్ని విధాల మేలు.**

**- కవిత సిడిపిఓ పెద్దపల్లి జిల్లా.**



చిన్నారులకు తల్లిపాలు అన్ని విధాల మేలు చేస్తాయని వాటిని పట్టించడం ఎంతో శ్రేయస్కరం. తల్లిపాల విశిష్టత ప్రయోజనాలు ఉపయోగాలపై అవగాహన పెంచేందుకే ప్రభుత్వం ప్రతి ఏడాది ప్రత్యేకంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తుంది. తల్లిపాలతో పాటు చిన్నారులకు అందించాల్సిన అనుబంధ ఆహారము గర్భిణీ స్త్రీలు పాటించాల్సిన జాగ్రత్తలు తీసుకోవలసిన పౌష్టికాహారం పై అంగన్వాడీ టీచర్లు అవగాహన కల్పిస్తారు. అంగన్వాడి టీచర్లు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించబడుతుంది. దీంతో శిశు మరణాలు తగ్గడంతో పాటు కుటుంబాల్లో ఆర్థిక భారం తగ్గుతుంది పిల్లల అభివృద్ధికి తోడుబాట అందుతుంది. చిన్నారుల తల్లులు అవగాహన కార్యక్రమంలో పాల్గొని సహకరించాలని కోరుతున్నాం.





# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత లేదు

## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా - లబ్ధిదారుల అవసరం మేరకు సమకూర్చాలి

## - పెద్దూరులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పరిశీలన

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత లేదని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరులో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ శుక్రవారం కేకే మహేందర్ రెడ్డి, అధికారుల తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత ఉందని, దీంతో పనులు వేగంగా ముందుకు వెళ్లడం లేదని పలువురు లబ్ధిదారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. జిల్లాలో ఇందిరమ్మ



ఇండ్ల నిర్మాణాలకు సరిపడా ఇసుక నిలువలు ఉన్నాయని వెల్లడించారు. నిర్మాణదారులకు ఇసుక విషయంలో ఇబ్బందులు ఎదురైతే గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ పరిధిలో వార్డ్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. వారు తమ పరిధిలోని తహసిల్దార్ల దృష్టికి తీసుకెళ్లి ఇండ్ల నిర్మాణాలకు సరిపడా ఇసుక సమకూర్చుతారని స్పష్టం చేశారు. పెద్దూర్ లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు సరిపడా ఇసుక సమకూర్చాలని సిరిసిల్ల తహసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని, ఆయా దశల్లో రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. ట్రాక్టర్ యజమానులు అధిక ధరలు వసూలు చేయవద్దని సూచించారు. లేబర్, వాహన ఛార్జీలు కలిపి రూ.1500 ట్రిప్పునకు తీసుకోవాలని తెలిపారు. ఇష్టారాజ్యంగా ధరలు వసూలు చేస్తే అధికారుల దృష్టికి తీసుకరావాలని, ఇందిరమ్మ కమిటీ, ధరల నియంత్రణ కమిటీ నిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు.

# నేర విచారణలో శాస్త్రీయ ఆధారాలు కీలకం.

## - కేసుల విచారణలో ఆధునిక ఫోరెన్సిక్ పద్ధతులు వినియోగించాలి

**-జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**





నేర విచారణలో శాస్త్రీయ ఆధారాలు,ఆధునిక ఫోరెన్సిక్ పద్ధతుల వినియో గం కీలకమని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అన్నారు.నేర సంఘటన స్థలంలో ఆధారాల సేకరణ,భద్రతలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా కేసుల దర్యాప్తులో కచ్చితమైన ఫలితాలు సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాల యంలో మెడికల్ కళశాల వైద్య నిపుణుల ఆధ్వర్యంలో జిల్లాలోని ఇన్వెస్టిగేషన్ అధికారులకు,స్టేషన్ రైటర్లకు ఫోరెన్సిక్ ఆధారాల సేకరణ పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేర పరిశోధనలో ఆధునిక సాంకేతికత ఉపయోగం పెరుగు తున్న నేపథ్యంలో,కేసుల విచారణలో ఆధారాలను సైన్స్ పరంగా విశ్లేషించ డానికి ఫోరెన్సిక్ శిక్షణ ఎంతో అవసరమని అన్నారు. ఆధునిక శాస్త్రీయ విధానాల ద్వారా నేరాలను సమర్థవంతంగా అదుపు చేసేందుకు పోలీస్ శాఖ మరింత ప్రావీణ్యంతో ముందుకు సాగుతోందని,కేసుల విచారణలో ఆధారాలను సైన్స్ పరంగా విశ్లేషించడానికి ఫోరెన్సిక్ శిక్షణ ఎంతో అవసరమన్నారు.ఇలాంటి శిక్షణల ద్వారా కేసుల విచారణలో పోలీస్ అధికారులు మరింత నిష్ణాతులుగా తయారవుతారని వెల్లడించారు.హత్యలు, ఆత్మహత్యలు, దొంగతనాలు తదితర నేర సంఘటనలో ఆధారాలు ఏ విధంగా సేకరించాలి, ఏ ఏ ఆధారాలు సేకరించాలి,ఏ విధంగా భద్రపర చాలి,ఫోరెన్సిక్ ల్యాబొరేటరికి ఎలాంటి శాంపిల్స్ పంపించాలనే అంశాలపై ఇన్వెస్టిగేషన్ అధికారులకు, స్టేషన్ రైటర్లకు ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాల ఫోరెన్సిక్ నిపుణులు అవగాహన కల్పించారు. జిల్లా పోలీస్ అధికా రులకు,సిబ్బందికి ఫోరెన్సిక్ సైన్స్ పై అవగాహన కల్పించిన మెడికల్ కళశాల వైద్య బృందాన్ని అభినందించిన, జిల్లా ఎస్పీ వారికి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వరి, వైస్ ప్రెసిపల్ డా. లక్ష్మీ నారాయణ,డా. నిర్విష హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఫోరెన్సిక్ మెడిసిన్, డా. వినేయ్, కళాశాల ప్రొఫెసర్లు,డాక్టర్ల తోపాటు సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, ఆర్.ఐ లు యాదగిరి, మధుకర్, ఎస్.ఐ లు అన్ని పోలీస్ స్టేషన్ల రైటర్స్ పాల్గొన్నారు.


**విలేకరులు కావలెను**

**జిల్లా వ్యాప్తంగా ఈ క్రింది ఏరియా వారీగా విలేఖరులు కావలెను**

**పెద్దపల్లి**

◆ రామగుండం ◆ పెద్దపల్లి టౌన్ ◆ కమాన్‌పూర్ ◆ పాలకుర్తి ◆ అంతర్గాం

**సిరిసిల్ల**

◆ వేములవాడ టౌన్ ◆ వేములవాడ రూరల్

**కరీంనగర్**

◆ కరీంనగర్ రూరల్ ◆ శంకరపట్నం ◆ రామడుగు ◆ సైదాపూర్ ◆ తిమ్మాపూర్

**జగిత్యాల**

◆ మెట్‌పల్లి టౌన్ ◆ వెల్గటూరు ◆ జగిత్యాల రూరల్ ◆ మెట్‌పల్లి రూరల్ ◆ బుగ్గారం

అర్హతలు: 1. జర్నలిజంపై ఆసక్తి, 2. సమకాలిన పరిస్థితులపై అవగాహన, 3. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

సూర్య www.suryaa.com

ఆసక్తి గలవారు సంప్రదించగలరు
కరీంనగర్ యూనిట్ కార్యాలయం
రామకృష్ణ కాలనీ, తిమ్మాపూర్
సెల్: 94929 83400

### పారమిత ఉన్నత పాఠశాలలో

# ఘనంగా " ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవ " వేడుకలు



సూర్య కరీంనగర్

స్థానిక నగరంలోని మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో ఈరోజు ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నూతనంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత సమన్వయకర్తలు స్కార్ఫ్ లు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ అనేది ప్రపంచంలోనే అతి పెద్ద సేవా సంస్థ. సమాజ సేవ కొరకు "సిద్ధంగా ఉంటాము" అనే నినాదంతో ప్రజలకు సేవ చేస్తుంది, కావున ప్రతీ విద్యార్థి ఈ కార్యక్రమంలో పాల్గొని 4 సంవత్సరాల శిక్షణ తీసుకుని గవర్నర్, రాష్ట్రపతి అవార్డులు పొంది క్రమశిక్షణ మరియు విలువలతో కూడిన జీవితాన్ని గడుపుతూ దేశసేవ చేయాలని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా: ఇనుగంటి ప్రసాదరావు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థినీ విద్యార్థులకు ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పారమిత పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, వినోదరావు వి.యు.యం.ప్రసాద్, టి. ఎస్వీ. రమణ, హనుమంతరావు,ప్రధానోపాధ్యాయులు బాలాజీ ప్రశాంత్, కవిత, సమన్వయకర్తలు శ్రీనాథ్, మాళవిక,సరిత, లావణ్య, గైడ్ కెప్టెన్ రజిత, స్కౌట్స్ మాస్టర్ జిలాని లు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.

# హత్యాయత్నం కేసులో ఇద్దరికి ఐదేళ్ల జైలు శిక్ష

### - వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్

సూర్య వేములవాడ

హత్యాయత్నం కేసులో నిందుతులకు 05 సంవత్సరాల జైలు శిక్ష,1000 రూపాయల జరిమాన విధిస్తూ అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజేయ్ కుమార్ జాధవ్ శుక్రవారం రోజున తీర్పు వెల్లడించినట్లు వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతు బోయినపల్లికి చెందిన పిర్యాది అలువాల లచ్చవ్వ ఫిబ్రవరి 17, 2023 రోజున వేములవాడ పోలీస్ స్టేషన్ లో చేసిన పిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. సీఐ పేర్కొన్న వివరాల ప్రకారం లచ్చవ కొడుకు శ్రీనివాస్ కి 15 సంవత్సరాల క్రితం వివాహం జరుగగా, ఇద్దరు పిల్లలు సంతానం. పిర్యాది కోడలు కొద్ది రోజుల క్రితం పురుగుల మందు త్రాగి చనిపోవడంతో ఆమె మరణానికి ఆమె భర్త, కుటుంబ సభ్యులే కారణమని భావించిన ఆమె తండ్రి భూపతి మల్లయ్య, అన్న విజయ్ ఆర్ అండ్ ఆర్ కాలనీ చింతలటాన ఫిబ్రవరి 17, 2023 రోజున శ్రీనివాస్ ను అతని స్నేహితుడు మోహన్ లు ఇద్దరు కలిసి కర్ర, ఇనుప రాడుతో కొట్టగా, తీవ్ర గాయా లయ్యాయి. అప్పటి ఎస్ఐ ఎండి రఫీక్ ఖాన్ ఎస్సై కేసు నమోదు చేయగా, దర్యాప్తు అధికారి సిఐ ఓ వెంకటేష్ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగిందన్నారు. సీఎమ్ ఎస్ఐ రవీంద్రనాయుడు, కానిస్టేబుల్ మధుసూదన్, కోర్టు కానిస్టేబుల్ సురేష్ లు కోర్టులో సాక్ష్యులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజిరెడ్డి వాధించగా, కేసు పూర్వపాలను పరిశీలించి అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజయ్ కుమార్ జాధవ్ నిందుతులకు 05 సంవత్సరాల జైలు శిక్ష,1000 రూపాయల జరిమాన విధించినట్లు వేములవాడ టౌన్ సిఐ వీర ప్రసాద్ తెలిపారు. నింధితునికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి విచారణ అధికారులు ఎండి రఫీక్ ఖాన్ ఎస్సై, సిఐ ఓ. వెంకటేష్, ప్రస్తుత సిఐ వీర ప్రసాద్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజి రెడ్డి, సీఎమ్ఎస్ ఎస్ఐ రవీంద్రనాయుడు, సీఎమ్ఎస్ కానిస్టేబుల్ మధుసుదన్ కోర్ట్ కానిస్టేబుల్ సురేష్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## చొప్పదండి కురుమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక


సూర్య చొప్పదండి



చొప్పదండి కురుమ సంఘం ఎన్నికలు శుక్రవారం సంఘ భవనంలో జరిగాయి.ఈ ఎన్నికల్లో కురుమ సంఘం అధ్యక్షులుగా పెద్ది బక్కయ్య, ఉపాధ్యక్షులుగా బండారి రాజేశం,గొరె మెంబెర్స్ గా పెద్ది శంకర్,పెద్ది రాములు, ఇరుమాండ్ల లచ్చయ్య,గుంటి రాజయ్య ఎన్నికైనట్లు సంఘ సభ్యులు తెలిపారు.వార్డ్ కౌన్సిలర్ రాజన్నల రాజు,ఏఎంసి డైరెక్టర్ గోస్కుల కొమురయ్య,యాత్ అధ్యక్షులు జిట్టా కుమార్, కుల పెద్దలు బీరయ్య రవి,ప్రదీప్, సతీష్ పాల్గొన్నారు.

## కొడిమ్యాల మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మిసి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

సూర్య కొడిమ్యాల



లికొడిమ్యాల మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి/ షాదీ ముబారక్ చెక్కులను మరియు ముఖ్య మంత్రి సహాయ నిధి (%జవీ=ఖీ%)చెక్కులను పంపిణి చేసిన చొప్పదండి శాసనసభ్యులు డా.మేడిపల్లి సత్యం ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరి నారాయణ,మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి,ఎం ఆర్ ఓ, ఎం పీ డీ ఓ స్వరూప, మండల సీనియర్ నాయకులు మల్లికార్జునరెడ్డి,మహిపాల్ రెడ్డి, గడ్డం చంద్రమోహనరెడ్డి,కిషన్ రెడ్డి,రవి, అల్లేశ్వరి గణేష్ చారి, రాజు, శ్రావణ్,కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## జులై మాసంలో రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి

### - సింగరేణి ఆర్జీ-1 జిఎం డి.లలిత్ కుమార్

సూర్య–గోదావరిఖని:

సింగరేణి కాలరీస్ రామగుండం ఏరియా–1 పరిధిలోని బొగ్గు గనులు జులై మాసంలో 3 లక్షల 20 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 3 లక్షల 33 వేల టన్నులు సాధించి 104 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఆ ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిఎం మాట్లాడుతూ ఆర్జీ–1 ఏరియాలోని బొగ్గు గనులు 13వేల టన్నులు అధికంగా బొగ్గు ఉత్పత్తి సాధించడం సంతోషంగా ఉంది అని అన్నారు. అంతేకాకుండా జిడికె–5 ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో జూలై మాసంలో 2 లక్షల 10వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను, 2 లక్షల 60 వేల టన్నులతో 124 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ రికార్డు స్థాయిలో ఉత్పత్తి సాధించిన కార్మికులను, ఇందుకు సహకరించిన అధికారులను జిఎం అభినందించారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో రామగుండం ఏరియా–1 ఎస్.ఓ.టు జిఎం ఆంజనేయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ఏజీఎం(ఐఈడి) ఆంజనేయులు, డిజీఎం ఏరియా వర్క్ షాప్ జితేందర్ సింగ్, ఇతర అధికారులు ధన లక్ష్మి బాయి, వీరారెడ్డి, వేణు, శ్రావణ్ కుమార్, ఫిరోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## శస్త్రలో ముందస్తు వరలక్ష్మీ వ్రత వేడుకలు

సూర్య హుజురాబాద్

హుజురాబాద్ పట్టణంలోని శస్త్ర పబ్లిక్ స్కూల్ లో శుక్రవారం ముందస్తు వరలక్ష్మి వ్రత వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాలలో వరలక్ష్మి విగ్రహాన్ని పూలు, తోరణాలతో అలంకరించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వేణు మాధవ్ మాట్లాడుతూ... శ్రావణ మాసంలో వరలక్ష్మి వ్రతం చేసుకోవడం వల్ల మహిళలకు ఎంతో శుభప్రదాయమని, లక్ష్మీ దేవిని పూజించి తమ కుటుంబానికి ఆర్థిక సంపదను ఇవ్వాలని కోరుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నేటి పిల్లలకు మన సంస్కృతి, సాంప్రదాయాలు తెలుస్తాయని అన్నారు. సాంప్రదాయాలను రేపటి తరానికి అందించి వాటిని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. లక్ష్మీదేవిని ఎన్ని రకాలుగా పూజించాలో వివరించారు. ఈ సందర్భంగా పిల్లలు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంగీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా శ్రావణ శుక్రవారం ఉత్సవాలు

సూర్య కరీంనగర్





గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ (అటోనమస్), కరీంనగర్లో శ్రావణ శుక్రవారం ఉత్సవాలు వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో ఉత్సాహంగా నిర్వహించ బడ్డాయి. ముఖ్య అతిథిగా కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. వరలక్ష్మి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు మన సంప్రదాయ విలువలను విద్యార్థుల్లో పెంపొందిస్తాయి," అని అన్నారు.ఈ కార్యక్రమానికి అదనపు పరీక్ష నియంత్రణాధికారి డాక్టర్ రజని ఇతర అధ్యాపకులు అనిత,రవళి కృష్ణ, రేఖా, రాణి విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు, సంగీతం, నృత్యం, సంప్రదాయ వస్త్రధారణలతో కళకళలాడిన ఈ ఉత్సవం, విద్యార్థినుల్లో ఆనందాన్ని, ఉత్సాహాన్ని నింపింది.ప్రత్యేకంగా విద్యార్థినులు స్వయంగా , పల్లకీ అలంకరణ, మల్లెపూలతో తీర్చిదిద్దిన పరిసరాలు ఆకట్టుకున్నాయి.

## హోంగార్డుకు ఘనంగా వీడ్కోలు పలికిన సీపీ

సూర్య కరీంనగర్



కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని హుజురాబాద్ పోలీసు స్టేషన్ లో విధులు నిర్వహించిన హోంగార్డు దాసరి లింగయ్య శుక్రవారం పదవీ విరమణ పొందారు. పోలీసు శాఖకు 23 సంవత్సరాల పాటు నిస్వార్థ సేవలు అందించిన దాసరి లింగయ్యకు కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ హోంగార్డు దాసరి లింగయ్యకు పూలమాల వేసి, శాలువాతో సత్కరించారు. ఆయన చేసిన సేవలను కొనియాడుతూ, జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నర్సయ్యకి దీర్ఘాయుష్షు, మంచి ఆరోగ్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ (హోంగార్డ్స్) మోడెం సురేష్, హెడ్ కానిస్టేబుల్ లచ్చయ్య, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో సీట్లకోసం దరఖాస్తులు ఆహ్వానం

సూర్య,రాయికల్

రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో గల మోడల్ స్కూల్లో మిగిలి ఉన్న సీట్ల కోసం విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కొల్లూరి సంతోష్ ఒక ప్రకటన తెలిపారు. పాఠశాలలో తరగతులు వారిగా మిగిలి ఉన్న సీట్లు. ఆరవ తరగతిలో 43,ఏడవ తరగతి లో47,ఎనిమిదవ తరగతిలో 27,తొమ్మిదవ తరగతిలో 10,పదవ తరగతిలో 9 సీట్లు,ఇంటర్ ప్రథమ సంవత్సరం లో 44,ద్వితీయ సంవత్సరంలో 57 ఖాళీగా ఉన్నాయని, ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులు ఆగస్టు 10వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# సమస్యలపై పెన్షనర్ల సంఘటిత ఉద్యమం

**సూర్య జగిత్యాల అర్బన్**

గత ప్రభుత్వం 58 నుంచి 61 ఏళ్ళకు ఉద్యోగ విరమణ వయస్సు పెంచింది. ఈ పెంపుతో సుమారు మూడు దశాబ్దాలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రజలకు సేవలందించి ఉద్యోగ విరమణ పొంది విశ్రాంతి తీసుకోవాల్సిన వయస్సులో రిటైర్మెంట్ ప్రయోజనాల కోసం ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి కలిగిందని పెన్షనర్లు వాపోతున్నారు.భవిష్యత్తులో అక్కరకు వస్తాయని భావించి ఉద్యోగులుగా పనిచేస్తున్న కాలంలో సాధారణ భవిష్యనిది కింద దాచుకున్న డబ్బులు సైతం రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగదు రహిత వైద్య సేవలు అందించాలని,డి.ఏ బకాయిలు చెల్లించాలని,మెరుగైన పీ ఆర్.సీ 51 శాతం ఫిట్మెంటుతో ఇవ్వాలని, ఉద్యోగులకు ఇచ్చినట్లుగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న పెన్షనర్లకు ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇవ్వాలని పెన్షనర్స్ కోరుతున్నారు. ప్రభుత్వం ఇంకా స్పందించక పోతే టీ ఉద్యోగుల,పెన్షనర్ల జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాలకు సిద్దమంటున్నారు.

జగిత్యాల జిల్లాలో 2024 మార్చి నుంచి 2025జులై వరకు సుమారు 1600 మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అధికారులతో కలిసి సుమారు 1600 మంది ఉద్యోగ విరమణ పొందారు. వీరికి నెల నెలా పెన్షన్ మాత్రమే అందుతున్నది.కానీ రిటైర్మెంట్ అనంతరం రావాల్సిన జి.పి.ఎఫ్,సరెండర్ లీవ్ సాలరీ, గ్రాట్యుటీ,తదితర ఆర్థిక ప్రయోజనాలు అందడం లేదని విశ్రాంత ఉద్యోగులు,ఉపాధ్యాయులుతీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సర్కారు నుంచి రూ.600 కోట్లు రావాల్సి ఉందని చెబుతున్నారు. అంతేకాక జిల్లాలోని 2024కు ముందు ఏళ్లలో రిటైర్డ్ ఆయిన 8 వేల మంది వివిధ కేడర్ల పెన్షనర్లు తమకు రావాల్సిన పెండింగ్ డి.ఏ.లు, ఇవ్వాల్సిన మెరుగైన పి.ఆర్.సి, నగదు రహిత వైద్య సేవలు, కొత్త పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరణ, తెలంగాణ ఉద్యమ ఇంక్రిమెంట్, తదితర సమస్యల పరిష్కారం కాక గత ప్రభుత్వంలో,ప్రస్తుత ప్రభుత్వంలో సైతం నిరీక్షిస్తున్నారు.డిమాండ్ల సాధనకు ఆగస్టు 11న హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద మహా ధర్నాకు రాష్ట్ర పెన్షనర్ల జేఏసీ పిలుపునిచ్చింది.

**- సమస్యలపై సంఘటితంగా ఉద్యమిస్తాం**
**టీ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్**



పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి సంఘటి తంగా ఉద్యమిస్తాం. 2024 తర్వాత ఉద్యోగ విరమణ పొందిన వారికి ప్రభుత్వం చెల్లించాల్సిన ప్రయోజనాలు సత్వరం విడుదల చేయాలి.నాలుగు డి.ఏ.లు పెండింగ్‌లో ఉన్నాయి. మెరుగైన పీ.ఆర్.సీ.ప్రకటించాలి.తెలంగాణ ఉద్యమం లో పాల్గొన్న పెన్షనర్లకు ఉద్యోగుల వలె ఉద్యమ ఇంక్రిమెంట్ ఇవ్వాలి.నగదు రహిత వైద్య చికిత్సలకు ఈ.హెచ్.ఎస్.అమలు చేయాలి. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలి.

# రాష్ట్రస్థాయి నిర్ణయాలు క్షేత్రస్థాయిలో తప్పకుండా అమలు జరగాలి

## - రాష్ట్ర వైద్య ఆరోగ్య సంచాలకులు డాక్టర్ బి. రవీంద్ర నాయక్

**సూర్య జగిత్యాల**



రాష్ట్రస్థాయిలో రూపొందించిన వివిధ కార్యక్ర మాలు, క్షేత్రస్థాయిలో తప్పకుండా అమలు జరగాలని, ప్రత్యక్షంగా పర్యటించి తెలుసుకొం టూ, తగిన చర్యలు తీసుకోవడం కోసమే జిల్లా స్థాయిలో పర్యటన చేపట్టినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్ అన్నారు.జగిత్యాల జిల్లాలోనీ ప్రధాన హాస్పిటల్ ను శక్రవారం సందర్శించిన ఆయనకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం జి కృష్ణమూర్తి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అఫ్ పబ్లిక్ హెల్త్ రవీంద్రనాయక్ మాట్లాడుతూ రాష్ట్రస్థా యిలో రూపొందించిన వివిధ కార్యక్రమాలు, క్షేత్రస్థాయిలో అమలు పరచాలని, ఆసుపత్రిలో వసతులు ,మందుల వివరాలు పరిశీలించారు. పలువురు రోగులతో మాట్లాడి వివరాలు తెలు సుకున్నారు.ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులకు సిబ్బందికి సూచిం చారు. సిబ్బంది సమయ పాలన పాటించాలని ఆదేశించారు. అనంతరం ప్రోగ్రాం అధికారులతో జిల్లాలో అమలు చేస్తున్న వివిధ ఆరోగ్య కార్య క్రమాల గూర్చి సమీక్ష నిర్వహించారు.ముఖ్యంగా కాలానుగుణ వ్యాధుల పట్ల సంసిద్ధత, ప్రతి రోజు వస్తున్న ఓపి వివ రాలు అందులో జరంతో బాధపడుతున్నటు వంటి వ్యక్తులు యొక్క వివ రాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రులలో అందుతున్న ల్యాబ్ సేవలు ప్రసవాల గూర్చి తెలుసుకున్నారు. గవర్నమెంట్ ఆసుపత్రుల్లో జరిగే ప్రసవల్లో 75 శాతం సిజేరియన్ కానుపు లతో జగిత్యాల జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందని దీనిని తగ్గించి సాధారణ ప్రసవాలు అయ్యేలా గర్బవతులను ప్రోత్సహించవలేనని పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రాల్లో అందుతున్న వివిధ ఆరోగ్య సేవల విషయంలో పూర్తి సంతృప్తి వ్యక్తపరుస్తూ సేవలను మరింత మెరుగు పరచాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవ సేవలను మెరుగు పరచాలని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం జి కృష్ణమూర్తి, ఆర్ ఎం ఓ డాక్టర్ సుమన్ , ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఏ శ్రీనివాస్, డాక్టర్ జైపాల్ రెడ్డి, డా. అర్చన, యన్ హెచ్.యం డి.పి.ఓ టి రవీందర్, ఎ ఎం.ఓ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాం

## - టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని టీయుడబ్ల్యూజే (ఐజెయు) జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశం జగిత్యాల ప్రెస్ క్లబ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమం కోసం పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. వృత్తి పరంగా ఎన్నో ఒత్తిడిలకు లోనవుతూ అనారోగ్యానికి గురవుతున్న జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కోసం జర్నలిస్టు సంక్షేమ నిధిని ఏర్పాటు చేసేందుకు తీర్మానించారు. జర్నలిస్టులకు వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంచేందుకు తెలంగాణ మీడియా అకాడమీ ద్వారా శిక్షణ తరగతులు నిర్వహించేందుకు తీర్మానించారు. జిల్లా కార్యవర్గంలో ప్రాతినిధ్యం లేని మండలాల నుండి స్థానిక ప్రెస్ క్లబ్ బాధ్యుల సూచనతో జిల్లా కమిటీలోకి తీసుకోవాలని నిర్ణయించారు. ఓటర్ లిస్ట్ లో తప్పులను సవరించి అర్హులైన కొత్త సభ్యులకు సభ్యత్వం ఇస్తూ సభ్యులందరికీ గుర్తింపు కార్డులు అందజేయాలని సమావేశంలో తీర్మానించారు. మండల ప్రెస్ క్లబ్బులను బలోపేతం చేయడంతో పాటు గడువు ముగిసిన మండల ప్రెస్ క్లబ్ ల ఎన్నికలు నిర్వహించేందుకు కన్వీనర్లను నియమించి రెండు నెలలలోగా ఎన్నికలు జరిపేందుకు తీర్మానించారు. జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించి జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించాలని తీర్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎలాంటి భేదాభిప్రాయాలకు తావివ్వకుండా జిల్లాలోని సీనియర్ జర్నలిస్టుల సహకారంతో జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా జిల్లా యూనియన్ పనిచేస్తుందన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె. సురేంద్ర కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, లక్ష్మణ్ యాదవ్, టీవీ సూర్యం, ఆదిల్, జిల్లా బాధ్యులు సిరిసిల్ల వేణు గోపాల్, హరికృష్ణ, హైదర్, అల్లే రాము, చంద్ర శేఖర్, రాజకుమార్, నరేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో బి ఆర్ ఎస్ బి.సి. నాయకుల సమావేశం

**సూర్య కొడిమ్యాల**



కరీంనగర్ బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీకి చెందిన బీసీ నాయకులతో శుక్రవారం రోజున గంగుల కమలాకర్ కరీంనగర్ శాసన సభ్యులు సభా అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా మధుసూదనా చారి, స్వామి గౌడ్, శ్రీనివాస్ గౌడ్,మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు సుంకె రవి శంకర్,రసమయి బాలకిషన్, సతీష్ కుమార్, పుట్ట మధు, తదితర ముఖ్యనాయకులు హాజరైన కార్యక్రమానికి కొడిమ్యాల మండలం నుండి బి ఆర్ ఎస్ బీసీ నాయకులు తరలి వెళ్లారు.ఈనెల 8వ తేదీన బీసీ గర్జన కరీంనగర్ లో ఉండబోతుందని బీసీలకు 42 % రిజర్వేషన్ కొరకై తెలంగాణ ఉద్యమ తరహాలో రానున్న రోజులలో బీసీ ఉద్యమం చేయడానికి సిద్ధం అని అన్నారు.సమావేశం లో పాల్గొన్న వారిలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, తిర్మలాపూర్ సింగిల్ విండో చైర్మన్ పోలు రాజేందర్, రైతు విభాగం మండల అధ్యక్షులు బండి రాజేందర్ గౌడ్, కొండగట్టు దేవస్థానం మాజీ డైరెక్టర్ ఒల్లాల లింగ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ బల్కం మల్లేశం యాదవ్, మాజీ సర్పంచ్ అక్క పల్లి రాజేశం రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు లేగల రాజేశం, మీడియా విభాగం నియోజకవర్గ ఇన్చార్జ్ మొగిలి పాలెం రమేష్,గ్రామ శాఖ ల అధ్యక్షులు ఆకునూరి మల్లయ్య, చెల్లా లక్ష్మణ్, నమిలికొండ మాజీ ఎంపీటీసీ మహేష్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ లు గోలి ఐలయ్య,అబ్దల్ శుకూర్,పవన్, గణేష్,మున్నూరు కాపు సంఘం జగిత్యాల జిల్లామహిళా అధ్యక్షురాలు గాదే స్రవంతి, లక్ష్మీనారాయణ,తదితర నాయకులు పాల్గొన్నారు.

# సెర్ప్ కార్యక్రమాలు బాధ్యతతో చేయాలి

## - డిఆర్డిఓ రఘువరణ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



పేదరిక నిర్మూలన కార్యక్రమం కింద జగిత్యాల జిల్లాలో ఐకేపీ సెర్ప్ ద్వారా అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను ఎపియంలు బాధ్యతతో పూర్తి చేయాలని జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్ అన్నారు. శుక్రవారం జిల్లా కార్యాలయంలో జిల్లా లోని సెర్ప్ నిబంధనల మేరకు ఆయా మండలాలో పని చేసి నూతనంగా ఇతర మండలాల్లో బదిలీలు అయిన ఎపియం లతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సెర్ప్ నిబంధనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సెర్ప్ సిబ్బంది కి సాధారణ బదిలీలు చేయడం జరిగిందని, కొత్తగా కేటాయించిన మండలాల్లో సెర్ప్ కార్యక్రమాలైన బ్యాంక్ లింకేజి, మార్కెటింగ్, ఫామ్, నాన్ ఫామ్, స్త్రీనిధి కార్యక్రమాలు, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలు విజయవంతం అయ్యేలా కృషి చేసి జిల్లాను ముందంజలో నిలపాలని అలాగే ప్రస్తుతం విధుల్లో చేరిన మండలాల్లో అన్ని వర్గాల వారితో, అన్ని శాఖల వారితో సమన్యాయం చేసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా ఏపియంలకు బదిలీలు చేరికల నియామక పత్రాలను అందజేయడం జరిగింది. అంతకు ముందు ఏపియం లు మర్యాదపూర్వకంగా పుష్ప గుచ్ఛం అందజేయడం జరిగింది.ఎపిడీ సునీత, డిపియంలు విజయ భారతి, నాగేశ్వర్రావు, నారాయణ, జిల్లా వింగ్ ఎపియంలు, ఆయా మండలాల ఎపియంలు తదితరులు హాజరైయ్యారు.

# ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్‌పై అవగాహన...

## - ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్ కుమార్

**సూర్య సిరిసిల్ల టౌన్**

ప్రమాదాల నివారణకు సిరిసిల్ల ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు.సిరిసిల్ల పట్టణంలోని ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.మద్యం సేవించి ఎవరు ఆటోలు నడపవద్దని,ఎక్కడపడితే అక్కడ ఆటోలు ఆపి ప్రయాణికులను ఇబ్బంది పెట్టవద్దన్నారు. ఆటోకు సంబంధించిన సరైన ధ్రువపత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని లేనియెడల శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్ కుమార్ హెచ్చరించారు.



# రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

## - నాణ్యత పాటించని రెస్టారెంట్ల సీజ్, జరిమానా

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో శుక్రవారం ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ దాడుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించని పలు రెస్టారెంట్లకు జరిమానావించడంతోపాటు సీజ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ డైరెక్టర్ ఐపిఎం డాక్టర్ సి శివలీల ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ పి. రోహిత్ రెడ్డి , ఎస్. శ్రీషిక ,పి.స్వాతి,వి.అంకిత్ రెడ్డి లతో కూడిన బృందం సిరిసిల్ల జిల్లాలోని పలు రెస్టారెంట్లలో తనిఖీలు నిర్వహించారు. వేములవాడ మండల కేంద్రంలోని తాజ్ ఫ్యామిలీ రెస్టారెంట్ లో నిర్వహించిన తనిఖీల్లో అపరిశుభ్ర వాతావరణంలో భోజనం తయారు చేయడం, కిటికీలకు మెష్ లేకపోవడం,పెస్ట్ కంట్రోల్ పాటించకపోవడం,అపరిశుభ్రంగా ఉన్న రిఫ్రిజిరేటర్లలో నిలువ చేసిన దుర్వాసనతో కూడిన మాంసపు ఉత్పత్తులను భారీ మొత్తంలో గుర్తించారు. ఎగ్జాస్టర్ ఫాన్స్ పై నూనెతో కూడిన దుమ్ము ధూళితో పేరుకుపోవడం, ఫుడ్ హ్యాండ్లర్స్ హెయిర్ క్యాప్, హ్యాండ్ గ్లోవ్స్ ధరించకపోవడం,అపరిశుభ్ర ప్రాంతంలో మూతలు తీసిన దుమ్ము ధూళి ఈగలతో కూడిన,వండిన ఆహార పదార్థాలను, కుళ్లిపోయిన,ఉడికిన గుడ్లు, హానికర రసాయనాలతో కూడిన కృత్రిమ రంగులు



కలిపిన బిరియాని ఇతర ఆహార పదార్థాలను గుర్తించారు. రెస్టారెంట్ లో 20 వేల 500 రూపాయల విలువ గల సుమారు 70 కిలోల నిల్వ ఉంచిన మాంసం, కాలం చెల్లిన టీ పౌడర్ మరియు ఇతర ముడి సరుకులు, లేబుల్ డిఫెన్స్ కలిగిన కాజు, మసాలా పొడులు, మిగిలి ఉంచిన బిర్యాని,ఇతర ఆహార పదార్థాలను ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఫుడ్ సేఫ్టీ టాస్కోర్స్ హెడ్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో అక్కడికక్కడే ధ్వంసం చేశారు.ఎఫ్ఎస్ఎస్ 2006 చట్టం ఉల్లంఘించినందుకు నోటీసులు జారీ చేయడంతో పాటు, హోటల్లో పూర్తిగా అపరిశుభ్ర వాతావరణ ఉన్నందుకు ఎఫ్ఎస్ఎస్ చట్టం 2006, మున్సిపల్ చట్టం 2019 చట్ట ప్రకారం 30 వేల రూపాయల జరిమానా విధించి రెస్టారెంట్ ను సీజ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని రుచి హోటల్ లో ఆకస్మికంగా తనిఖీ చేయగా అపరిశుభ్ర వాతావరణంలో వంటలు చేయడం, ఫుడ్ హ్యాండ్లర్స్ గ్లౌజ్,హెయిర్ క్యాప్స్ ధరించకపోవడం,వండిన ఆహారంపై మూతలు కప్పకపోవడం, ఈగలతో కూడిన ఆహారం ఉండడం, మూతలతో కూడిన డస్ట్ బిన్స్ వాడకపోవడం, పెస్ట్ కంట్రోల్ లేకపోవడం, స్టోర్ రూమ్ లో వంటకు ఉపయోగించే నాణ్యతలేని ముడి సరుకులు ఉండడం, కుళ్ళిపోయిన ఫంగల్ ఇన్ఫెస్టేడ్ కాలిఫ్లవర్, క్యారెట్, ఇతర కూరగాయలు ఆహార తయారీకి ఉపయోగించడం,కాలం చెల్లిన ముడి సరుకులు, హోటల్ యాజమాన్యం కలిగి ఉండాడాన్ని గమనించారు. ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ బృందం 2006 ఉల్లంఘించినందుకు గాను, రుచి హోటల్ యాజమాన్యానికి నోటీసులు జారీ చేసి, అనుమానిత ఆహార పదార్థాల శాంపుల్స్ సేకరించి పరీక్ష కోసం హైదరాబాద్ లో గల ల్యాబ్ కు పంపించారు. వెయ్యి రూపాయల విలువగల 5 కిలోల పురుగులతో కూడిన మైదాపిండి, కుళ్లిపోయిన కూరగాయలు, కాలం చెల్లిన ముడి సరుకులను ప్రజల ఆరోగ్యం దృష్ట్యా అక్కడికక్కడే ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారి బి జ్యోతిర్మయి మాట్లాడుతూ నిబంధనలు పాటించని, ప్రభుత్వ అనుమతులు లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వ్యాపారాలపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తేల్చిచెప్పారు. వ్యాపారులు నిబంధనలు పాటిస్తూ బాధ్యతతో వ్యవహరించాలని,ప్రజల ఆరోగ్య రక్షణ కోసం తెలంగాణ ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.



## వన మహోత్సవంలో భాగంగా ఈత మొక్కలు నాటిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలం మల్కాపూర్ లో ప్రభుత్వం చేపడుతున్న వనమహోత్సవంలో భాగంగా గౌడ కులస్తు లకు జీవనోపాధి అయిన ఈత మొక్కలను ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి నాటారు. మల్కాపూర్ కు ఎమ్మెల్యే రావడంతో మహిళలు ఎక్సైజ్ అధికారులు గౌడ కులస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో గౌడ కులస్తులతో కలిసి మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ గౌడ కులస్తులకు జీవనోపాధి అయిన ఈత మొక్కలను నాటమని వాటిని సంరక్షించుకొని జీవనోపాధి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై ప్రణీత్ గౌడ్, తాసిల్దార్ నారాయణ రెడ్డి ,ఎంపీడీవో జయశీల,ఏపీవో సబిత , ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్,బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్ , సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్,మండల అధ్యక్షులు మండల రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్ , నాగుల వంశీ , ఏఎంసి వైస్ చైర్మన్ వినోద్ రెడ్డి ఉన్నారు

## నేడు పీఎం కిసాన్ నిధులు విడుదల

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

రైతులకు పెట్టుబడి సహాయం కింద ప్రతి ఏటా కేంద్ర ప్రభుత్వం నాలుగు నెలలకు ఒకసారి 2000 చొప్పున 6000 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తుండగా ఇందుకు సంబంధించి 20వ దఫా నిధులను శనివారం ఉదయం 11 గంటలకు వారణాసిలో జరిగే కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ విడుదల చేయనున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 9.7 కోట్ల రైతుల ఖాతాలోకి 20,500 కోట్లు జమ కానున్నాయి. పెద్దపెల్లి జిల్లాలోని 73,400 మంది రైతుల ఖాతాలోకి శనివారం 14.68 కోట్లు జమ కానున్నట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు.

## జిల్లాలో ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్మెంట్ లో పైరవీల జోరు.

**- జూనియర్ ఉపాధ్యాయులను వదిలి, సీనియర్ లకు బదిలీలా?**

**- ఇల్లంతకుంట హైస్కూల్లో ఎక్కువ మంది విద్యార్థులు గుర్తింపు.**

**- విద్యార్థులు తక్కువగా వున్న స్కూల్స్ ఉపాధ్యాయులను వదిలి,ఎక్కువ మంది విద్యార్థులు వున్న స్కూల్ ఉపాధ్యాయురాలికి బదిలీ ఆదేశాలు జారీ.**

**సూర్య. ఇల్లంతకుంట**

మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 221 మంది విద్యార్థులకు సాంఘికశాస్త్రం బోదిస్తున్న ఉపాధ్యాయురాలిని శుక్రవారం వర్క్ అడ్జస్ట్మెంట్ లో భాగంగా జిల్లా విద్యాశాఖ,అనంతగిరి జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.అయితే విచిత్రం ఏంటంటే అదే మండలంలోని గాలిపల్లి హై స్కూల్లో 150 మంది విద్యార్థులు.సోషల్ బోదిస్తున్న రెండు సోషల్ పోస్టుల్లో ఒకరైన జూనియర్ ఉపాధ్యాయుడు,కందికట్కూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కూడా 88 మంది విద్యార్థులకు సోషల్ బోదిస్తున్న ఇద్దరు ఉపాధ్యాయుల్లో ఒకరు జూనియర్ ఉన్నారు. ఇద్దరు ఉపాధ్యాయులు ఇల్లంతకుంట జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలి కంటే జూనియర్స్ అయినప్పటికీ కూడా వారిని బదిలీ చేయకుండా,సీనియర్ ఉపాధ్యాయురాలును బదిలీ చేయటం వెనుక జిల్లా విద్యాశాఖ,కలెక్టరేట్ లలో పైరవీలు ఏ విధంగా జరుగుతున్నాయో అర్థం అవుతుంది.వర్క్ అడ్జస్ట్మెంట్ లో సీనియర్స్ ను వదిలి జూనియర్స్ ను మాత్రమే బదిలీ చేయాలి అని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికి కూడా అవేమి పట్టకుండా బదిలీ చేయటం దారుణం అని అంటున్నారు. ఇంకా ముఖ్య విషయం ఏంటంటే ఇల్లంతకుంట జడ్పహెచ్ఎస్ పాఠశాలలో 221 మంది విద్యార్థులు మండలంలో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న స్కూల్ అయినప్పటికీ కూడా ఇక్కడి నుండి బదిలీ చేయటం దారుణం అంటున్నారు.ఇప్పటికైనా వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి తప్పుడు బదిలీలను నిలిపివేసి,న్యాయపరంగా సీనియర్స్,జూనియర్స్ ను పరిగణలోకి తీసుకుంటూ బదిలీలు చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి.

## అర్హులైన వారికి ఇండ్లను మంజూరు చేయండి -

**- ఎంపీడీవోకు సూచించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం -**

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలం మల్కాపూర్ లో వన మహోత్సవంలో భాగంగా ఈత మొక్కలను నాటడానికి వచ్చిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు మల్కాపూర్ గ్రామస్తులు కలిసి వారి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారు చెప్పిన సమస్యలను విని ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని అన్నారు వెంటనే ఎంపీడీవో జయశీల పిలిపించుకొని మారుమూల గ్రామం అయినా మల్కాపూర్ లో అరులైన ప్రతి ఒక్కరికి ఇండ్లను మంజూరు చేయాలని అప్పటికప్పుడే తెలియజేశారు.

## హైర్ బస్ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అంజీ

**సూర్య మెట్పల్లి**



మెట్పల్లి హైర్ బస్ ఓనర్ అసోసియేషన్ ఎన్నికల్లో సోగాల అంజి ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు.శుక్రవారం నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షుడితో పాటు గౌరవ అధ్యక్షుడిగా ఎస్ కె .జహీర్, ఉపధ్యక్షుడిగా మాడవేణి శ్రీకాంత్,క్యాషియర్ గా కంచర్ల మధు,జెర్రీ జగన్,సెక్రటరీ గా సాజిద్, జనరల్ సెక్రెటరీగా సుద్దాల వినోద్,సలహాదారులుగా, కోల వెంకటేష్ సత్యం,రుద్ర శంకర్,తులసి సాయి ప్రసాద్,రఫీక్,అసిఫ్, కేంగర్ల శ్రీను,గ్రూప్ ఆర్గనైజర్స్ గా,నల్ల రాజకుమార్,సీహెచ్.సంగ మహేశ్వర్.వాసాల ప్రణీత్,బస్ స్టాండ్ క్లీనర్ ఇంజార్జ్ అశ్వక్,కార్యవర్గ సభ్యులుగా శ్రీను,శ్రీకాంత్,చిలక అవినాష్, మనోజ్, విజయ్,వినోద్ లు ఎన్నికైనట్లు అసోసియోషన్ సభ్యులు తెలిపారు.

## సీజనల్ వ్యాధులపై గ్రామస్తులకు అవగాహన

**- ఏఎన్ఎం వసంత.**

**సూర్య బోయినపల్లి..**



బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో శుక్రవారం సీజనల్ వ్యాధులపై గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఏఎన్ఎం వసంత తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించము. సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టడానికి వ్యాధుల లక్షణాలు, వ్యాప్తి, నివారణ మార్గాల గురించి అవగాహన . వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, ఆహారపు అలవాట్లు, నీటిని శుభ్రంగా ఉంచుకోవడం వంటి అంశాల పై సూచనలు చేయడం జరిగిందన్నారు. ఏఎన్ఎం వసంత, ఆశా వర్కర్లు అనసూయ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి ఆవరణలో మొక్కలు నాటిన విద్యార్థిని రాపర్తి ప్రేరణ

**సూర్య బోయినపల్లి..**



గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన వ్యవస్థాపకులు మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన హరిత సేనలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో వారి ఇంటి ఆవరణలో కుటుంబ సభ్యులతో కలిసి మొక్కలు నాటిన రాపర్తి రమేష్ మంజుల చిన్న కుమార్తె విద్యార్థిని రాపర్తి ప్రేరణ. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ పాల్గొని మొక్కలు నాటడం సంతోషంగా ఉందని తెలిపారు .ఇట్టి కార్యక్రమంలో రాపర్తి హనుమద్లు, కనకమ్మ, ఏడపల్లి స్వప్న ,ఏడపెల్లి మల్లవ్వ, హరిత సేన సభ్యులు కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర పరిస్థితుల్లో రెస్క్యూ శిక్షణ దోహదపడుతుంది

**- జిఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

అత్యవసర పరిస్థితులలో రెస్క్యూ శిక్షణ దోహదపడుతుందని జిఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆర్జీ-2 ఏరియా రెస్క్యూ స్టేషన్ నందు ఇనిషియల్ రెస్క్యూ లో 61 రోజుల శిక్షణను పూర్తి చేసుకున్న 2 వ బ్యాచ్ మహిళా అండర్ మేనేజర్ ఉద్యోగులకు సర్టిఫికెట్స్, డ్రెస్స్ కోడ్ అందించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి రెస్క్యూ జనరల్ మేనేజర్ కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై సర్టిఫికెట్స్, డ్రెస్ కోడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోగలిగే నైపుణ్యం పెంపొందించుకొని విధినిర్వహణలో ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడతుందని అన్నారు. అలాగే జాతీయ, అంతర్జాతీయ రెస్క్యూ పోటీలకు సింగరేణి మహిళా టీం సభ్యులు సిద్ధంగా ఉండాలని వారు అన్నారు. ఈ శిక్షణలో వారికి మైనింగ్ థియరీ, గ్యాసెస్, గ్యాస్ డిటెక్టర్స్, ఫస్ట్ ఎయిడ్, రెస్క్యూ రికవరీ, ఫైర్ ఫైటింగ్, ఫైర్ ఎక్సిస్టెన్స్ స్పెషలిజెడ్ ఎక్విప్మెంట్స్ తదితర విషయాల పైన శిక్షణ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమములో రెస్క్యూ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ మూర్తి, ట్రైనర్స్ కిషన్ రావు, శ్రావణ్, రెస్క్యూ సిబ్బంది, శిక్షణ పూర్తి చేసుకున్న మహిళా అండర్ మేనేజర్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# మెలకువలతో వరి సాగు రైతుకు లాభదాయకం

**సూర్య, హుజురాబాద్**

వరి సాగులో రైతులు మెలకువలు నేర్చుకుంటే లాభదాయకమని, వీటిలో నేరుగా విత్తే పద్ధతి ఒకటని సేద్య విభాగ శాస్త్రవేత్త జె. విజయ్ తెలిపారు. శుక్రవారం వ్యవసాయ క్షేత్రంలో వరి సాగు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వలన చాలా మంది రైతులు వరిసాగు వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. ఇప్పటికే నార్లు పోసుకునే సమయం దాటిపోయినందున నేరుగా విత్తుకునే వరి సాగు చేపట్టడం చాలా లాభదాయకం అని అన్నారు. ఈ పద్ధతిలో సాగు చేసుకోవాలనుకునే రైతులు స్వల్పకాలిక వరి రకాలను ఉపయోగించి నేరుగా విత్తే (బురద పదనులో వెదజల్లడం, డ్రం సీడర్ పద్ధతి) పద్ధతులలో ఆగష్టు మొదటి వారం వరకు



సాగు చేసుకోవచ్చని అన్నారు. వరి సాగులో స్వల్ప కాలిక రకాలు (120-125 రోజులు) సన్న గింజ రకాలు, తెలంగాణ సోన (ఆర్ఎన్ఆర్-15048), కూనారం రైస్-2 (కెఎన్ఎం-1638), డబ్ల్యూజీఎల్-962 దొడ్డు గింజ రకాలు, జగిత్యాల రైస్ - 1 (జెజిఎల్-24423), కూనారం సన్నాలు (కెఎన్ఎం-118), ఎంటియు-1010 రకాలు ఉన్నాయని అన్నారు. నాటు విధానం లాగానే పొలాన్ని దమ్ము చేసుకోవాలి, పొలంలో ఎత్తుపల్లాలు లేకుండా సమంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. దమ్ము చేసుకున్న పొలంలో వెదజల్లే పద్ధతికి ఎకరాకు 8-10 కిలోల విత్తనం డ్రమ్ సీడర్ ద్వారా విత్తుకునప్పుడు 10-15 కిలోల విత్తనం సరిపోతుందని అన్నారు. డ్రం సీడర్ అద్దెకు లభిస్తుందని అన్నారు. మరిన్ని సలహాలు, సూచనల కోసం సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏడిఏ జి. సునీత, వ్యవసాయ అధికారి సిహెచ్. భూమిరెడ్డి, ఏఈఓ నిఖిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- రాష్ట్ర ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్**

**సూర్య, మల్యాల**



ప్రభుత్వాసుపత్రిలోరోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్ అన్నారు శుక్రవారం మల్యాల ప్రభుత్వ ఆసుపత్రి ను సందర్శించారుఅనంతరం ఆరోగ్య కార్యక్రమాలు ముఖ్యంగా మాతా శిశు కార్యక్రమాలపైసమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరిగైన వైద్య సేవలు అందించాలని సూచించారుఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ ఉప జిల్లావైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ మండల వైద్యాధికారి డాక్టర్ మౌనిక రమేష్ తదితరులు పాల్గొన్నారు

## దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, బోయినపల్లి**



మండల కేంద్రం చెందిన బిఆర్ఎస్ నాయకులు శాతవాహన యువజన సంఘం అధ్యక్షులు నల్లగొండ అనిల్ కుమార్ గురువారం నూతన గృహప్రవేశం జరగగా శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై నల్లగొండ అనిల్ కుమార్ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే వెంట ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ ,బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి , సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిరెడ్డి మహేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి అక్కనపల్లి ఉపేందర్ ,ఏఎంసి వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, కొడగాని వెంకటేష్, తదితరులు ఉన్నారు

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో ఉచిత దంత పరీక్షలు

**సూర్య, కరీంనగర్ టౌన్**




స్థానిక కరీంనగర్లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించడం జరిగింది.డాక్టర్ నాళ్ళ సత్య విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఇండియన్ డెంటల్ అసోసియేషన్ కరీంనగర్ అధ్యక్షులు డాక్టర్ జాకీర్, సెక్రటరీ డాక్టర్ అనిల్ కుమార్, కోశాధికారి డా.శివ సంతోష్ ,సీనియర్ దంత వైద్యులు డా. త్రినాథ్ రెడ్డి పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు నిర్వహించారు. ఇందులో డా. జయకృష్ణ, డా.మురళీ మోహన్, డా.చంద్ర శేఖర్, డా.బాస శ్రీనివాస్, డా.చంద్ర శేఖర్, డా.శ్రీనివాస చారి, డా.జవాలి రెడ్డి, డా.సంపత్, డా.భాస్కర్ రెడ్డి, డా.రవి కుమార్ పాల్గొన్నారు బల్మూరి కరుణాకర్ రావు, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఇంజనీర్ కోల అన్నారెడ్డి ,ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, గోలి పూర్ణచందర్, కొత్తూరి ముకుందం, గట్టు రాంప్రసాద్, పుల్లూల శ్యామ్, ఎలగందుల శ్రీనివాస్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకుళాదేవి, పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి, తదితరులు పాల్గొన్న వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు .

## అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ ప్రవేశాల గడువు ఆగస్టు 13 వరకు పెంపు

**సూర్య, మంథని**

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో బి.ఏ., బీ.కాం., మరియు బీఎస్సీ కోర్సులలో మొదటి సంవత్సరం లో ప్రవేశాలకై గడువు ఆగస్టు 13 వరకు ఉన్నదని అభ్యాసకుల సహాయ కేంద్రం సమన్వయకర్త కర్నాటి కృష్ణ మరియు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓఝా ఒక ప్రకటనలో తెలియజేశారు. రెగ్యులర్ లేదా ఓపెన్ ఇంటర్, పాలిటెక్నిక్ లేదా ఐటిఐ మొదలైన రెండేళ్ల కోర్సును పూర్తి చేసుకున్న విద్యార్థులందరూ ఓపెన్ డిగ్రీ ప్రథమ సంవత్సరం లో ప్రవేశానికి అర్హులని తెలియజేశారు. తమ దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా యూనివర్సిటీ వెబ్సైట్ను సందర్శించి చేసుకోవచ్చని అన్నారు. అలాగే రెండవ మరియు మూడవ సంవత్సర విద్యార్థులు తమ ట్యూషన్ ఫీజును చెల్లించాలని తెలియజేశారు. మరిన్ని వివరాలకు కళాశాలలోని అభ్యాసకుల సహాయ కేంద్రాన్ని లేదా మొబైల్ నెంబర్ 7382929649 లో సంప్రదించాలని తెలిపారు.

## ఆటో డ్రైవర్ల దినోత్సవంలో పాల్గొన్న సుడా చైర్మన్

**సూర్య, కరీంనగర్**



మంచిర్యాల చౌరస్తాలోని లోకల్ ఆటో స్టాండ్ అసోసియేషన్ దండి రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా ఆటో డ్రైవర్ల దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కేక్ కట్ చేసి డ్రైవర్లకు తినిపించి ప్రయాణీకులకు అనుకూలంగా మెలిగి ఉత్తమ ఆటో డ్రైవర్లుగా పేరు తెచ్చుకున్న కె అంజయ్య,కె మల్లేశం,శేఖర్ లను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జితేందర్, మహేష్, సుదర్శన్, పరశురాం, శ్రీనివాస్, రాజేశం తదితరులు పాల్గొన్నారు. మృతుడు కుటుంబానికి 5

## వేములవాడ ప్లంబర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అబ్దుల్ రజాక్

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని ఎస్.ఆర్.ఆర్ ప్లంబర్స్ అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారం పట్టణంలోని ఉర్దూ మీడియం స్కూల్ ఆవరణలోని ప్రైవేట్ భవనంలో జరిగాయి. నూతన అధ్యక్షులుగా అబ్దుల్ రజాక్ గెలుపొందగా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా శంశొద్దీన్, ఉపాధ్యక్షులుగా రంజాన్,కోశాధికారిగా జాకీర్, కార్యవర్గ సభ్యులుగా ఎన్. ప్రవీణ్, డి.ప్రసాద్,రఫీక్, సల్మాన్, ప్రభాకర్, యూసుఫ్ ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహణ కమిటీ తెలిపింది. ఈ సందర్భంగా ప్లంబర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ అధ్యక్షుడిగా తనను అత్యధిక ఓట్లు వేసి గెలిపించిన ప్లంబర్ అసోసియేషన్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే అసోసియేషన్ బలోపేతానికి కృషి చేస్తానని సంఘ సభ్యులకు ఎలాంటి సమస్యలు వచ్చినా ముందుండి పరిష్కార దిశగా తీసుకెళ్తానని ఆయన తెలిపారు. అనంతరం ఎన్నికలలో నూతనంగా గెలుపొందిన ప్లంబర్ అసోసియేషన్ కమిటీని సంఘ సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వ విప్ 'ఆది' సహకారంతో 4 లక్షల ఎల్వోసీల మంజూరు

**సూర్య, వేములవాడ:**

వేములవాడ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో 4 లక్షల ఎల్వోసీల మంజూరు అయ్యాయి. వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామానికి చెందిన చందనం రాములుకు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే, తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశించారు. తదుపరి ప్రభుత్వం నుండి 4 లక్షల రూపాయలను ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేయించారు. కాగా, ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## లక్షల రైతు బీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, మల్యాల**

మల్యాల మండలం నూకపల్లి గ్రామానికి చెందిన నూలుగొండ భూమయ్య ఇటీవల మృతిచెందంతో శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వారి కుటుంబ సభ్యులకు ఐదు లక్షల రైతు బీమా చెక్కును అందజేశారు అలాగే రామన్నపేట గ్రామానికి చెందిన నేరెళ్ల సాయి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 ఆర్థిక సాయం అందజేశారుఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి మార్కెట్ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ సింగిల్ విండో చైర్మన్లు ముత్యాల రామలింగారెడ్డి తొట్ల చంద్రశేఖర్ కాంగ్రెస్ నాయకులు దారం ఆదిరెడ్డి వెల్మ లక్ష్మారెడ్డిముత్యం శంకర్ గౌడ్ శనిగారం తిరుపతి నేరెళ్ల సతీష్ రెడ్డి ముత్యాల నరసింహారెడ్డి మ్యాక లక్ష్మణ్ వెల్మ కృష్ణారెడ్డికోలాని మారుతి దిండ ప్రవీణ్ కుమార్ కటకం వినయ్ శ్రీ కోటిశ్రీకాంత్ నులుగొండసురేష్ తదితరులు పాల్గొన్నారు



## యూరియా అక్రమంగా దాచిపెట్టిన రవాణా చేసిన కఠిన చర్యలు

**- ఎస్.ఐ శ్రీనివాస్**

**సూర్య, రుద్రంగి**



యూరియా అక్రమంగా దాచిపెట్టిన రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవని రుద్రంగి ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రుద్రంగి పరిధిలోని మానాల క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ని ఎస్ఐ శ్రీనివాస్ తనిఖీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా అక్రమంగా దాచిపెట్టిన రవాణా చేసిన, బ్లాక్ మార్కెటింగ్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ అధికారులు సూచించిన దాని ప్రకారం రైతులు యూరియా వాడుకోవాలని తెలిపారు. ఎవరైనా అక్రమంగా యూరియా దాచిపెట్టిన వ్యవసాయేతర పనులకు యూరియా వాడిన ఇలాంటి సమాచారం ఉంటే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని కోరారు. చెక్ పోస్ట్ వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## నేడు కమాన్ పూర్ మార్కెట్ కమిటీ సమావేశంలో పాల్గొనున్న మంత్రి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మార్కెట్ కమిటీ సమావేశంలో శనివారం ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొననున్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు తో పాటు కమిటీ తో సమావేశమై వారిని సన్మానించనున్నారు. శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు, నూతన మండల అధ్యక్షుడు అన్వర్ ను కాంగ్రెస్ నాయకులు సన్మానించారు.

# ఇందిరమ్మ ఇల్లు పథకంలో కాంట్రాక్టర్ల దోపిడీ

## - ఆర్డీఓ ఎల్. జీవాకర్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన ముజాహిద్

**సూర్య, కోరుట్ల రూరల్**

ఇందిరమ్మ ఇల్లు పథకం కింద కాంట్రాక్టర్లు ముడి సరుకుల ధరలు స్వచ్ఛందంగా పెంచి పేద ప్రజలను అప్పుల భారం వైపు నెట్టుతున్నారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ మహమ్మద్ ముజాహిద్ ఆర్డీఓ ఎల్. జీవాకర్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సిమెంట్ బస్తా, స్టీల్, ఇసుక, గుండు ధరలు నియంత్రణ లేకుండా అధికంగా వసూలు కావడం వల్ల బేసిమెంట్ స్థాయికే రూ.3 లక్షలు వ్యయం అవుతోందని ముజాహిద్ తెలిపారు. పథకం



ద్వారా కలలు నెరవేర్చుకోవాల్సిన పేదలు, భారీ అప్పుల్లో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర సెక్రటరీ సమాజ్‌వాది పార్టీ, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్, సంచార ముస్లిం తెగల సంఘం, అడ్వైజర్ మహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ ఈ దోపిడీపై అధికారులు తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి, సరుకుల ధరలపై నియంత్రణ విధించాలన్నారు. పేదలకు ఇల్లు కావాలి అప్పుల పాలు కాకూడదు. పథకాన్ని నిజంగా పేదలకు ఉపయోగపడే విధంగా అమలుపరచాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ బారి ఎంపీజే, ఉపాధ్యక్షులు మొహమ్మద్ నజీబుద్దీన్, యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ కోరుట్ల ప్రెసిడెంట్, మొహమ్మద్ ఆరిఫ్ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపా పార్టీ సత్తా చాటుతుంది

## - బీజేపి రాష్ట్ర నాయకుడు చిట్నేని రఘు

**సూర్య, మెట్‌పల్లి**

రాబోయే స్థానిక సర్పంచ్,ఎంపీటీసి ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చాటుతుందని అధికార కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న విధానాలకు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు బుద్ది చెబుతారని బిజెపి రాష్ట్ర నాయకుడు చిట్నేని రఘు అన్నారు. పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పడకేసిందని, వర్షాకాలం కావడంతో గ్రామీణ ప్రాంతాల్లో దోమల బెడదతో పాటు ఇతర సమస్యలతో ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని అన్నారు. రానున్న రోజుల్లో సర్పంచ్,ఎంపీటీసి ఎన్నికలు నిర్వహిస్తే గ్రామీణ



ప్రాంతాల్లో బిజెపికి క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ఉండడంతో పోటీ చేసిన ప్రతి వర్డ్ గెలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు, అధికార పార్టీ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ సంవత్సర కాలంలోనే వ్యతిరేకత వచ్చిందని అందుకు ఉదాహరణగా రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారని ఆయన అన్నారు దీంతో పాటు గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఇప్పుడు కాంగ్రెస్ బిజెపి మధ్యనే పోటీ ఉంటుందని ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజలు గమనిస్తున్నారని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత ఎంతో ముందు చూపుతో బిజెపి పార్టీకి మద్దతు తెలుపుతున్నారని అన్నారు నిజామాబాద్ ఎంపీ అరవింద్ ఆధ్వర్యంలో పసుపు బోర్డు రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని, రానున్న రోజుల్లో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు రైతులకు అందిస్తామని తెలిపారు. అత్యధిక మెజార్టీలతో అత్యధిక స్థానాలు భాజపా స్వాధీనం చేసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుఖేందర్ గౌడ్, బొడ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఏఎంసీ చైర్మన్ కూతురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్‌పూర్ మాజీ ఏఎంసీ చైర్మన్ పూదరి సత్యనారాయణ కూతురు డా.శ్రీజను శుక్రవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. కరీంనగర్‌లోని కియా హాస్పిటల్‌లో ఆమె చికిత్స పొందుతుంది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. ఆయన వెంట బిఆర్ఎస్ రామగిరి మండల అధ్యక్షులు శంకేశి రవీందర్, మ్యాదర బోయిన కుమార్, పుల్లెల కిరణ్, దామెర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మల్యాల ఏపీఎంగా బాధ్యతలు చేపట్టిన ఏ దేవరాజ్

**సూర్య, మల్యాల**

మల్యాల ఏపిఎంగా ఏ దేవరాజ్ శుక్రవారం కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు ఇక్కడ పనిచేసిన ఏపీఎం రాజయ్య బదిలీపై కథలపూర్ మండలానికి వెళ్లారు మల్లాపూర్ మండలంలో ఏపీఎంగా పనిచేసిన దేవరాజ్ బదిలీపై ఇక్కడికి వచ్చారు బాధ్యతలు చేపట్టిన ఏపిఎం దేవరాజ్ నుకార్యాలయం సిబ్బంది స్వాగతం పలికి పూల గుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.



# మండల కేంద్రంలో వెలగని వీధి దీపాలు..

**సూర్య, వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో సుభాష్ నగర్ వివిధ నగరాల్లో వెలగని వీధి దీపాలు ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ.. అధికారుల పాలనతో వెలగని వీధి దీపాలే నిదర్శనమైన అన్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించుకున్న పట్టించుకున్న పాపాన పోలేదు ఇప్పటికైనా వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అధికారులు కోరుతున్నామని అన్నారు.

# ట్రిబుల్ ఐటీ సాధించిన విద్యార్థికి అభినందనలు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థి దీకొండ యశ్వంత్ మహబూబ్ నగర్ లోని ట్రిపుల్ ఐటీలో సీటు సాధించినట్లు హెచ్ ఎం వైద్యుల రాజిరెడ్డి తెలిపారు. చొప్పదండి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల నుండి ట్రిబుల్ ఐటీ సీటు సాధించిన ఏకైక విద్యార్థి అశ్వంత్ అని హెచ్ ఎం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వంత్ చురుకైన, క్రమశిక్షణ గల నిరుపేద విద్యార్థి అని ఇష్టంతో చదువుడం వల్ల తను అనుకున్న లక్ష్యాన్ని సాధించాడన్నారు. అశ్వంత్ ని ఆదర్శంగా తీసుకుని ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అశ్వంత్ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, జలపతి, జలీల్, పద్మ, పుష్పలత, సత్యనారాయణ, శారద, సుధారాణి, షరీఫ్ పాష, వీరెందర్, శారద,సమత, క్రిష్ణ, లక్ష్మి, వేణుమాధవ్, ఫర్హానా పాల్గొన్నారు.

# ఘనంగా ఆటో డ్రైవర్ల దినోత్సవ వేడుకలు

**సూర్య, ఎలిగేడు**

ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎలిగేడు మండల కేంద్రంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షుడు కవ్వంపల్లి శ్రీనివాస్ (బంగ్లా) మాజీ వార్డు సభ్యులు మామిడాల రమేష్ తాటిపల్లి సతీష్ బాబు మాట్లాడుతూ రాత్రింబవళ్లు కష్టపడుతూ ప్రయాణి కులను వారి అవసరాల నిమిత్తము గమ్యం చేర్చుటలో ఆటో డ్రైవర్ల పాత్ర కీలక పాత్ర ఉందన్నారు. ప్రభుత్వపరంగా ఆటో యూనియన్ డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాలని అనంతరం కేక్ కట్ చేసి స్వీటు పంపిణీ చేశారు.



# నేడు మంత్రి చే రూ.2.60 కోట్ల సీసీ రోడ్డు ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల నుండి లొంకకే సారం వరకు నిర్మాణం పూర్తయిన సిమెంట్ రోడ్డును శనివారం మధ్యాహ్నం రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించనున్నారు. సుమారు రెండు కిలోమీటర్ల దూరం వరకు రూ.2.60 కోట్లతో ఈ సిసి రోడ్డు నిర్మాణం పూర్తి అయింది. ఎమ్మెల్యే ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు మంత్రి శ్రీధర్ బాబు ఈ రోడ్డుకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేసినందుకు మాజీ జెడ్పిటిసి గంట పద్మ వెంకటరమణారెడ్డిలు కృతజ్ఞతలు తెలిపారు.

# బీజేపీలోకి... నల్ల...?

## - 5న పెద్దపల్లిలో జరిగే రాష్ట్ర అధ్యక్షుని సభలో చేరనున్న నల్ల మనోహర్ రెడ్డి

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



ఈ నెల 5 న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరగనున్న కార్యకర్తల సమ్మేళనం కార్యక్రమం జరుగుతుంది. జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు సమక్షంలో కండువా కప్పుకోనున్నారు. జూలపల్లి మండలానికి చెందిన నల్ల మనోహర్ రెడ్డి గత 20ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.. గ్రామాల్లో యువకుల్లో మంచి ఫాలోయింగ్ ఉండడంతో బీజేపీకి పెద్దపల్లి నియోజకవర్గంలో మంచి ఊపు వచ్చే అవకాశాలు ఉన్నాయని చర్చ జరుగుతుంది. నల్ల బీజేపీలో చేరికతో నూతనోత్సాహంతో పాటుగా రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీకి అదనపు బలం చేకూరుతుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

# ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ మేయర్

**సూర్య, కరీంనగర్**



శ్రావణ మాస తొలి శుక్రవారం సందర్భంగా కరీంనగర్ భగత్ నగర్‌లోని శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో విశిష్టంగా కుంకుమ పూజ నిర్వహించారు. మహిళా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమ, పుష్పాలతో అర్చనలు చేశారు. బీజేపీ నాయకులు, మాజీ మేయర్ వై.సునీల్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు కొలకని నర్సయ్య, పందుగ నాగరాజు, పిట్టల లింగయ్య, రాగిళ్ల లక్ష్మణ్, కంకటి శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సస్పెన్షన్‌ను వెంటనే ఉపసంహరించాలి

## - ఏఐటీయూసీ డిమాండ్

**సూర్య, కరీంనగర్**



చొప్పదండి మండలం రుక్మాపూర్ అంగన్వాడీ టీచర్ సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) కరీంనగర్ జిల్లా సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రుక్మాపూర్ కేంద్రం గత మూడు సంవత్సరాలుగా ఖాళీగా ఉండగా, అదనపు బాధ్యతతో పనిచేస్తున్న టీచర్‌పై విచారణ లేకుండానే సస్పెన్షన్ చేయడం అన్యాయమని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య పేర్కొన్నారు. వాటర్ సౌకర్యం లేక, పిల్లలకూ కూర్చొనడానికి వసతి లేని పరిస్థితుల్లో, టీచర్ వేసిన చర్యలను అభిప్రాయంతో కాకుండా వాస్తవ పరిస్థితుల ఆధారంగా పరిశీలించాలని కోరారు. అదనపు పని చేస్తూ ఎలాంటి వేతనం లేకుండా బాధ్యతలు నిర్వహిస్తున్న టీచర్‌ను ఒకపక్క సస్పెండ్ చేయడం మనోవేదనకు దారి తీస్తుందన్నారు. వెంటనే ఈ సస్పెన్షన్‌పై పునఃపరిశీలన చేయాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేసి అదనపు బాధ్యతలకు తగిన వేతనం కల్పించాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసింది.

# మహిళలు వ్యాపారంతో స్వయం సమృద్ధి సాధించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**

ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాల సభ్యులు మహిళలకు ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. ఇందిరా మహిళా శక్తి కింద సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని పెద్దూర్ లో మహాలక్ష్మి గ్రామైక్య మహిళా సమైక్య (మెప్మా) ద్వారా ఏర్పాటు చేసిన ఎరువులు, పురుగు మందులు, విత్తనాల దుకాణాన్ని కే కే మహేందర్ రెడ్డి తో కలిసి కలెక్టర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు ఇతర



స్వయం ఉపాధి యూనిట్లను అందజేస్తున్నామని, ఇటీవల పెట్రోల్ బంక్ ప్రారంభించామని తెలిపారు. త్వరలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 23 ఎరువుల దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నామని, ఇప్పటికే పలు దుకాణాలు ప్రారంభించామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన వ్యాపార అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం సమృద్ధి సాధించి రైతులకు మద్దతుగా నిలువాలని ఆకాంక్షించారు. రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మద్దతు పలకాలని కోరారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ స్వరూపా రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, మహిళా సంఘాల సభ్యులు మహిళలు స్థానిక నాయకులు రైతులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్ మనోజ్ పై పీడీ యాక్ట్ కేసు నమోదు

**సూర్య, చందుర్తి**



నిందుతుడు మనోజ్ కి పిడి యాక్ట్ నిర్బంధ ఉత్తర్వులు అందజేసి శుక్రవారం రోజున చందుర్తి సి.ఐ ఆధ్వర్యంలో చర్లపల్లి జైలు కి తరలించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. 2023 సం.లో హత్య కేసులో, దొంగతనం , బెదిరింపులకు పాల్పడిన కేసులలో నిందుతుడిగా మనోజ్..శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న మనోజ్ పై 2024 సంవత్సరంలో రౌడీ షీట్ ఓపెన్ అయింది.ఎస్పీ మాట్లాడుతూ చందుర్తి మండలానికి చెందిన బొల్లు మనోజ్ అనే వ్యక్తి మహిళ హత్య కేసు తో పాటుగా, హత్య కేసులల్లో, దొంగతనం,బెదిరింపులకు పాల్పడిన కేసులలో నిందుతుడిగా ఉండి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ తరచు ప్రజలను భయబ్రాంతులకు గురి చేయగా 2024 సంవత్సరంలో మనోజ్ పై రౌడీ షీట్ ఓపెన్ చేసి పలు మార్లు కౌన్సెలింగ్ నిర్వహించిన మనోజ్ ప్రవర్తనలో ఎలాంటి మార్పు రానప్పటికి తరచు నేరాలకు పాల్పడుతు ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్నందున జిల్లా కలెక్టర్ పిడి యాక్ట్ అమలు చేయడానికి ఉత్తర్వులు జారీ చేయగా చందుర్తి సి.ఐ వెంకటేశ్వర్లు మనోజ్ కి పిడి యాక్ట్ నిర్బంధ ఉత్తర్వులు అందజేసి నిందుతుణ్ణి చర్లపల్లి జైలుకు తరలించడం జరిగింది అని తెలిపారుజిల్లాలో ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ ఈసందర్భంగా హెచ్చరించారు. జిల్లాలో ఉన్న రౌడీ షీటర్స్ పై పాత కేసులలో ఉన్న నేరస్థులపై నిత్యం పోలీస్ నిఘా ఉంటుందని, గతంలో పలు కేసులల్లో నిందుతులుగా ఉండి తరచు నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ అమలు చేయడం జరుగుతుందని అన్నారు.

## ఆర్జీ-3 బొగ్గు ఉత్పత్తి 18.16 లక్షల టన్నులు

**- జీఎం నరేంద్ర సుధాకరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



2025-26వ ఆర్థిక సంవత్సరానికి 01 ఏప్రిల్ నుండి 31 జూలై వరకు ఆర్జీ-3 డివిజన్ బొగ్గు ఉత్పత్తి 20.70 లక్షల టన్నులకు గాను 18.16 లక్షల టన్నులతో 88 శాతం ఉత్పత్తి జరిగిందని ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు తెలిపారు. అదే విధంగా ఓవర్ బర్డెన్ 48 లక్షల క్యూబిక్ మీటర్లకు 37.65 లక్షల క్యూబిక్ మీటర్లతో 80 శాతం ఓబీ ఉత్పత్తి జరిగిందని తెలిపారు. ఆఫ్ లోడింగ్ హెచ్ డి, సి-5 కంపెనీ ద్వారా 80 లక్షల క్యూబిక్ మీటర్లకు 53.62 లక్షల క్యూబిక్ మీటర్లతో 67 శాతం సాధించడం జరిగిందని తెలిపారు. ఓసీపీ-1 సిహెచ్ పి ద్వారా 22.85 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందని తెలిపారు. జూలై నెలలో రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన 4.40 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 3.22 లక్షల టన్నులు అనగా 73 శాతం బొగ్గు ఉత్పత్తి తో పాటు, నిర్దేశించిన 9.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 13.07 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 138 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 4.79 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనుల వారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ జూలై నెలలో ఓ.సి.పి-1 గనికి నిర్దేశించిన 2.40 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 1.85 లక్షల టన్నులు అనగా 77 శాతం, ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన 2.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 1.37 లక్షల టన్నులు అనగా 69 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు. వర్ష కాలానికి అనుగుణంగా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు.

## గ్రాడ్యుటీ క్లయిమ్స్ త్వరగా పూర్తి చేసుకోండి

**- ఏరియా డీజీఎం పర్సనల్ పి.అరవింద్ రావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొంది వివిధ కారణాలతో గ్రాడ్యుటీ డబ్బులు తీసుకోకుండా పెండింగ్ లో ఉన్న క్లయిమ్స్ ను త్వరగా పూర్తి చేసుకోవాలని ఏరియా డీజీఎం పర్సనల్ పి.అరవింద్ రావు ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఆర్జీ-2 ఏరియాలో 130 మంది మాజీ ఉద్యోగులు క్వార్టర్ ఖాళీ చేయకుండా, 26 మంది ఎలాంటి సమాచారం లేకుండా గ్రాడ్యుటీ డబ్బులు తీసుకోకుండా ఉన్నారని తెలిపారు. కావున వారు ఏదైనా సమస్య ఉంటే త్వరగా పరిష్కరించుకొని గ్రాడ్యుటీ డబ్బులు తీసుకోవాలని వారు తెలిపారు.

## అడ్రియాల లో నూతన ప్యానెల్ త్వరలో ప్రారంభిస్తాం

**- జీఎం కొలిపాక నాగేశ్వరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



అడ్రియాల గనిలో ఒకటవ సీమ్ లో నూతన ప్యానెల్ త్వరలో ప్రారంభిస్తామని, అందుకే బొగ్గు ఉత్పత్తి తగ్గిందని జీఎం కొలిపాక నాగేశ్వరరావు తెలిపారు. జూలై నెల బొగ్గు ఉత్పత్తి వివరాలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ కొలిపాక నాగేశ్వర రావు తెలియజేశారు. వారు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కు జూలై నెలలో నిర్దేశించిన 1.35 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.13 లక్షల టన్నులు అనగా 10 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందని, అదేవిధంగా 0.03 టన్నులు రవాణా చేయడం జరిగిందన్నారు. అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. సింగరేణి సంస్థలో కొత్తగా బదిలీవర్కర్లు గా ఉద్యోగం లో చేరుతున్న వారు సంబంధిత అధికారులు, సూపర్వైజర్లు, సీనియర్ ఉద్యోగుల సలహాలు,సూచనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కోరారు.

## ఫీల్డ్ అసిస్టెంట్లకు గుడ్ న్యూస్ చెప్పిన ప్రజపాలన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**- ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద రాజు**

**సూర్య, ఇల్లంతకుంట**



ప్రజాపాలన ప్రజల ప్రభుత్వం లో ప్రజలతో మమేకమైన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల జీవితాలలో రాష్ట్ర ప్రభుత్వం వెలుగులు నింపుతున్నందున ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క, రాష్ట్ర క్యాబినెట్ మంత్రులకు ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్ల వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లూరి రవి, కోశాధికారి అవాల ప్రసాద్ లు శుక్రవారం ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.మంత్రి సీతక్క ను హైదరాబాద్ లోమర్యాద పూర్వకంగా కలిసి పూల బోకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం తెచ్చిన సర్కిల్ నెంబర్ 4779ను పూర్తిగా రద్దు చేసి,ఫీల్డ్ అసిస్టెంట్లకు హెల్త్ కార్డులు మంజూరు చేయుట, విధి నిర్వహణలో చనిపోయిన ఫీల్డ్ అసిస్టెంట్లకు పది లక్షల ఎక్స్ కేసియా ఇచ్చుట,ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరు నమోదు చేయుట కొరకు కొత్త మొబైల్ లేదా ట్యాబ్లు ఇచ్చుటకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలు పెంచుట, ఫిక్స్ టెన్యూర్ ఎంప్లాయ్ గా చేసి పే స్కేలు వర్తింప చేయుట వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యే విధంగా చూసిన డాక్టర్ జి సంజీవరెడ్డి,ఐ ఎన్ టి యూ సి జాతీయ అధ్యక్షులు ఆర్టీ చంద్రశేఖర్,ఎర్రగాని నాగన్న గౌడ్ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.

## కేజీబీవీ, మోడల్ స్కూల్ లో బాల భవిత్ కార్యక్రమం ప్రారంభం

**సూర్య, బోయినపల్లి**



రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శుక్రవారం బోయినపల్లి మండలంలోని కేజీబీవీ మోడల్ స్కూల్ లో,బోయిన్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మండల వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో వైద్య బృందం బాల భవిత కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పిల్లలకు, ఆరోగ్య సూచనలు, హ్యాండ్ వాష్ టెక్నిక్, సీజనల్ వ్యాధులతో అవగాహన కల్పించారు. అదేవిధంగా విద్యార్థి విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ప్రతి విద్యార్థికి ప్రత్యేక ఆరోగ్యకార్డును కేటాయించి దానిలో విద్యార్థికి సంబంధించిన బ్లడ్ గ్రూప్, కంటికి సంబంధించిన పరీక్షలు, ఇతర ఆరోగ్యకి సంబంధించిన పరీక్షల వివరాలు నమోదు చేసి సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయునికి అందజేశారు.ఈ కార్యక్రమం కలెక్టర్ ఆదేశానుసారం ప్రతినెల రెండుసార్లు, ఈ విద్యా సంవత్సరం మొత్తం నిర్వహించబడతాయని, ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని, మండల వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ విక్రమ్, డాక్టర్ వినూత్న, హెల్త్ సూపర్వైజర్ హేమలత ఆరోగ్య కార్యకర్తలు ఉషా దేవి, వరలక్ష్మి ఆశా కార్యకర్తలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘునాథ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

## లిటిల్ మోడల్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలి

**- డీఈఓ కు వినతి పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు**

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**

పాఠశాల భవన నిర్మాణం పనులు పూర్తికాకుండానే విద్యార్థులకు భయానక వాతావరణం లో విద్యా బోధన చేస్తున్న కమాన్పూర్ మండలంలోని లిటిల్ మోడల్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్లసందీప్, ప్రధాన కార్యదర్శి జిల్లెళ్ళ ప్రశాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసంపూర్ణంగా పూర్తయిన భవనంలోని తరగతి గదులు వర్షాలకు కూలిపోయే ప్రమాదం ఉందని అన్నారు. ఈ మేరకు డీఈఓ కు వినతి పత్రం అందజేసి వెంటనే పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# ప్రాణాలు పోయిన రామగిరి ఖిల్లా మేడిపల్లి భూములు ఇచ్చేది లేదు

## -గ్రామ సభలో తేల్చి చెప్పిన రైతులు -పోలీసు పహారాలో రైతు గ్రామసభ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి ఖిల్లా మేడిపల్లి శివారులోని భూములను ప్రాణాలుపోయిన ఇచ్చేది లేదని రత్నాపూర్ గ్రామస్తులు తేల్చి చెప్పారు. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో మేడిపల్లి శివారులో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు 203.21 ఎకరాల భూమిని తీసుకోవటానికి ప్రభుత్వం నిర్ణయించింది. దీనికిగాను మేడిపల్లి శివారులో భూములు కలిగి ఉన్న రత్నాపూర్ గ్రామ రైతుల ప్రభుత్వ పట్టా భూములు తీసుకోవడానికి ప్రాథమిక నోటిఫికేషన్ జిల్లా కలెక్టర్ గతంలో జారీ చేశారు. ఈ భూమి తీసుకోవాలని అధికారులు నిర్ణయించగా రత్నాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో మంథని ఆర్డీవో, భూసేకరణ అధికారి కాసబోయిన సురేష్ ఆధ్వర్యంలో తహసీల్దార్ పి.సుమన్ గ్రామసభ ఏర్పాటు చేశారు. 203.21 ఎకరాలలో 147.19 ఎకరాల పట్టా భూములు, 56.12 ఎకరాల ప్రభుత్వ భూమి తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించగా గతంలో రైతులు అనేక రీతిలో నిరసన వ్యక్తం చేశారు. గ్రామ సభ జరిగిన గ్రామ పంచాయితీ ఆవరణలో గోదావరిఖని ఒకటవ, రెండవ పోలీస్ స్టేషన్ సిఐలు ఇంద్రసేనా రెడ్డి, నక్క ప్రసాద్ రావు, ఎస్ఐలు శ్రీనివాస్, కొట్టే ప్రసాద్, గోపతి నరేష్, రమేష్, పురుషోత్తం దివ్య తో పాటు భారీగా పోలీస్ పహారా ఏర్పాటు చేశారు. భూముల వివరాలను రెవెన్యూ అధికారులు వెల్లడించారు. ఈ క్రమంలో హాజరైన రైతులలో 60 మంది రైతులు భూములు ఇవ్వమని, 19 మంది రైతులు భూములు ఇస్తామని లిఖితపూర్వకంగా రాసి ఇచ్చారు. యాదవ సంఘం, గౌడ సంఘం నాయకులు తమ 10 ఎకరాల భూములు ఇవ్వ మని, తమ ఉపాధి కోల్పోతామని లిఖితపూర్వక ంగా రాసి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఇండస్ట్రియల్ జోనల్ ఆఫీసర్ వై.మహేశ్వర్, మేనేజర్ జె.సురేష్, మండల వ్యవసాయాధికారి, గ్రామ స్పెషల్ ఆఫీసర్ చిందం శ్రీకాంత్, ఆర్ఐ కె.మహేష్, సెక్రటరీ గంగుల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

### మూడోసారి ముచ్చటగా ఆర్ఎంపీ మండల అధ్యక్షుడిగా బొద్దుల

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం ఆర్ఎంపి, పీఎంపీ సంఘం మండల అధ్యక్షుడిగా మూడోసారి బొద్దుల జగదీశ్వర్ ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలోని ఆర్ఎంపీ భవనంలో డివిజన్ అధ్యక్షులు కె.వి.చారి, డా.ఆనంద్, డా.శంకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల అధ్యక్షుడుగా బొద్దుల జగదీశ్వర్, జనరల్ సెక్రెటరీగా గండి పైడయ్య, కోశాధికారిగా నాంసాని సందీప్, ఉపాధ్యక్షులు గా సుంకే ప్రవీణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం మండల ఆర్ఎంపీ డాక్టర్లు ఎన్నుకోబడిన నాయకులను శాలువాతో ఘనం గా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ డాక్టర్లు ఆనంద్, శంకర్, అశోక్, నరసింహారెడ్డి, బుద్ధార్తి వెంకటేష్, సుభాష్, సిరిపురం సదానందం , రవికుమార్ , వొళాల మల్లేష్, సిహెచ్ మాణిక్యం, రాజు, సిహెచ్ అనిల్, రామచంద్ర రెడ్డి, బ్రహ్మం, రాము తదితరులు పాల్గొన్నారు.

### బిసి బాలుర వసతిగృహాన్ని ఆకస్మికంగా సందర్శించిన సుడా చైర్మన్

- బాలురతో కలిసి సహపంక్తి భోజనం చేసిన కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**సూర్య, కరీంనగర్**



ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా తెలుసుకోవడం కోసం సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి ముకరంపుర లోని కళాశాల స్థాయి బిసి బాలుర వసతిగృహాన్ని ఆకస్మికంగా సందర్శించారు. బాలురతో కలిసి సహపంక్తి భోజనం చేసిన నరేందర్ రెడ్డి నాణ్యమైన భోజనం అందించే విషయం లోగానీ మెనూ ప్రకారం ఆహారం అందించే విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని వార్డెన్ కు సూచించారు. మధ్యాహ్నం ఇవ్వాల్సిన మెనూలో కొన్ని మధ్యాహ్నం ఇవ్వకుండా సాయంత్రం ఇస్తున్నామని వార్డెన్ పేర్కొనగా అలా కాకుండా మెనూ ప్రకారం ఎప్పుడు ఏది ఇవ్వాలో అది ఇవ్వాల్సిందే అని నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశ్యంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మెస్ ఛార్జీలు పెంచిందని ఎక్కడ కూడా రాజీ పడకుండా మంచి నాణ్యమైన భోజనం అందించాలని నరేందర్ రెడ్డి సూచించారు.సుడా చైర్మన్ ఆకస్మికంగా సందర్శించ డంతో సంబంధిత సిబ్బంది హడావిడి చేశారు



# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- అధికార ప్రతినిధి బి.సుదర్శనం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సిఅండ్ఎండి సేనావత్ బలరాం నాయక్ ఆదేశాల మేరకు హైదరాబాద్ కి చెందిన కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సింగరేణి ఏరియా హాస్పిటల్ గోదావరిఖని నందు ఈ నెల 03వ తేదీన రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా సింగరేణి ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికార ప్రతినిధి బి.సుదర్శనం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ప్రధానమైన అత్యున్నతమైన వైద్య బృందం కార్డియాలాజిస్ట్, న్యూరోలాజిస్ట్, మెడికల్ గ్యాస్ట్రోలాజిస్ట్, యురోలాజిస్ట్ డాక్టర్ లు హాజరవుతున్నారని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

### శ్రీ సత్యసాయి శత జయంతి సందర్భంగా పల్లకి సేవ

**సూర్య, సెంటినరీ కాలనీ**

శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని సాయి నిలయం నుంచి గ్రామం లోని పురాతన ఆలయాలైన శ్రీ వేణుగోపాలస్వామి, శ్రీ ఉమామహేశ్వర ఆలయాల వరకు స్వామివారి పల్లకి సేవ నిర్వహించారు.100 పాటల గానామృతం నిర్వహణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి 100వ పుట్టినరోజు ఉత్సవాల సందర్భంగా సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు బోసకాల వెంకటస్వామి, 8వ కాలనీ సత్యసాయి సేవా సమితి కమిటీ నిర్ణయం మేరకు పల్లకి సేవ నిర్వహించారు. 8వ కాలనీ సత్యసాయి సేవాసమితి కన్వీనర్ నూక రమేష్ మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్య బాబా సేవా సమితి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలందరి శాంతి, అభివృద్ధి కొరకు భగవాన్ సత్యసాయి శత జయంతి సందర్భంగా వారి ఆశీస్సులతో ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి భక్తులు కాంటేవాడ బుగ్గాజీ, లక్ష్మణ్, గుండా శంకరయ్య, పుల్లూరి అన్వేష్, పింగిలి సుధాకర్, సుబ్బారావు, మల్లయ్య, లక్ష్మీనారాయణ, కొండ సమ్మయ్య, రజిత, స్వరూప, ఇందిరా కుమారి, గంట వెంకట రమణారెడ్డి, సత్యసాయి సేవా సమితి సేవాదళ్ సభ్యులు, పుర ప్రముఖులు, సాయి భక్తులు పాల్గొన్నారు.



## కాళేశ్వరం కూలిపోవడానికి కెసిఆర్ ఏ కారణం

- కేకే మహేందర్ రెడ్డి

**సూర్య, సిరిసిల్ల టౌన్**



9 ఏళ్ల బీఆర్ఎస్ పాలన లో రాజకీయ పునరేకి కరణ పేరిట ఇతర పార్టీల వాళ్లను బీఆర్ఎస్ లో కలుపుకున్నప్పుడు గుర్తుకురాని ప్రజాస్వా మ్యం ఇప్పుడు గుర్తొచ్చి ందా అని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ప్రశ్నించారు.సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ 9 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి రాజకీ య పునరేకీకరణ పేరిట ఎన్నో పార్టీల నాయకులను వాళ్ళ పార్టీలో చేర్చు కున్నప్పుడు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ద య్యాలు వేదాలు వల్లించినట్లు ఇప్పుడు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులపై మాట్లాడు తున్నారని అన్నారు. స్పీకర్ కు విచక్షణ అధికారులు ఉంటాయని న్యాయ స్థానాలు కేవలం సూచనలు సల హాలు మాత్రమే ఇస్తాయని అన్నారు.తలా తోక లేకుండా బిఆర్ఎస్ నాయ కులు మాట్లాడుతున్నారని అవినీతితో సంపాదించుకున్న సంపాదనతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిం చారు. కాళేశ్వరం కూలిపోవడానికి సూత్రధారి కేసీఆర్ అని నివేదికలు ఇస్తున్నాయని అన్నారు.పది సంవత్సరా లుగా రాష్ట్రాన్ని అన్ని విధాల దోచుకున్నారని దొంగ సంతకాలు చేసి ప్రతి పక్ష పార్టీలను పార్టీలో కలుపు కున్న చరిత్ర వారిదని అన్నారు. ప్రజాస్వా మ్యానికి నిలువెత్తు నిదర్శనంల కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన హక్కులతో ప్రజా పాలన సాగిస్తున్నట్లు తెలి పారు.ఈ విలేకరుల సమావేశంలో గడ్డం నరసయ్య,గోనె ఎల్లప్ప, వెలు ముల స్వరూప,ఆడెపు చంద్రకళ,కల్లూరి చందన,కోడం అమర్నాథ్, శ్రీకాంత్,కుడికెల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సూరమ్మ జాతర

**సూర్య, రుద్రంగి**



మండలం కేంద్రంలో అన్ని కుల సంఘాల ప్రజలు శుక్రవారం సూరమ్మ దేవతకు భక్తి శ్రద్ధలతో నైవేద్యం సమర్పించారు. రుద్రంగి గ్రామ శివారులోని అటవీ ప్రాంత ంలోని బుగ్గవద్ద గల సూరమ్మ ఆలయానికి కుల సంఘాల ప్రజలు వెళ్ళి నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించారు. సూరమ్మ పండగ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వర్షాలు సంవృద్ధిగా కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండి గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఏట శ్రావణమాసంలో గ్రామంలోని అన్ని కుల సంఘాలు కలిసి ఈ సూరమ్మ పండుగను ఘనంగా నిర్వహించడం ఆనవాతిగా వస్తుందన్నారు. భక్తి శ్రద్ధలతో శ్రావణమాసంలో సూరమ్మకు నైవేద్యం సమర్పించడం జరుగుతుందని తెలిపారు. సూరమ్మకు సమర్పించిన నైవేద్యంను గ్రామ శివారు ప్రాంతంలో గ్రామ ప్రజలకు వనభోజనాలు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, సూరమ్మ నిర్వహణ కమిటీ సభ్యులు గడ్డం స్వామి నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, తర్రె మనోహర్, ఎర్రం గంగ నర్సయ్య, కేసి రెడ్డి నర్సారెడ్డి, గండి నారాయణ, కొమిరె శంకర్, తర్రె లింగం, ఎర్రం రాజలింగం, మోతే నర్సయ్య తోపాటు కుల సంఘ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శ్రీ మహాశక్తి దేవాలయం

- ఘనంగా కుంకుమ పూజలు

**సూర్య, కరీంనగర్**



శ్రావణ మాసం రెండవ శుక్రవారం సంద ర్భంగా కరీంనగర్ పట్టణం చైతన్యపురి లోని మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాల యం భక్తులతో కిటకిట లాడింది. మహిళలు అశేష సంఖ్యలో తరలివచ్చి అమ్మవా ర్లను దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవార్లకు ఓడి బియ్యం సమర్పించారు. శ్రావణ మాసంలో వచ్చే శుక్రవారాలకు ఎంతో విశిష్టత ఉండడంతో, ముఖ్యంగా అమ్మవార్లను భక్తిశ్రద్ధలతో పూజి ంచే వారంగా శ్రీ మహాశక్తి దేవాలయంలోని ఆ అమ్మవార్లను పూజించడం వల్ల ఐశ్వర్యం, సౌభాగ్యం సిద్ధిస్తాయని మహిళలు ప్రగాఢంగా విశ్వసిస్తుంటా రు. దేవాల యంలోని ముగ్గురు శక్తివంతమైన అమ్మవార్లను పూజిస్తే తమ కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో ఉంటారని శ్రీ మహాశక్తి దేవాలయా నికి వచ్చే భక్తుల విశ్వాసం.సాయంత్రం దేవాలయంలో సామూహిక కుంకు మ పూజలు కూడా ఘనంగా జరిగాయి. మహిళలు లక్ష్మి దేవి పూజలో పాల్గొని, వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు.